పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజిస్టర్డ్)

पद्मशाली युवक संघ, मुंबई (रजिस्टर्ड)

PADMASHALI YUVAK SANGH, MUMBAI (REGD.)

నవంబర్ - 2015 - ఏప్రిల్ - 2016


# పద్మ ప్రకాశం

పద్మశాలి కులబాంధవుల అర్థవార్షిక పత్రిక

సంఘ సభ్యులకు మరియు జ్ఞాతి బాంధవులకు

## దసరా, దీపావళి

మరియు

## నూతన సంవత్సరం - 2016

## శుభాకాంక్షలు



పద్మశాలి ముకుటం

కీ॥ శే॥ ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ

(జననం 27.09.1915, నిర్యాణం 21.09.2012)

## తేది 17.04.2015, శుక్రవారము,
## సంఘ స్థాపన దినోత్సవ వేడుకలు జరుపుకున్న దృశ్య మాలిక



















# పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజిస్టర్డ్)

# पद्मशाली युवक संघ, मुंबई (रजिस्टर्ड)

# PADMASHALI YUVAK SANGH, MUMBAI (REGD.)

Plot No. 41, Sadanand Jadhav Marg, Near Keshar Baug, Naigaum, Dadar (E), Mumbai - 400 014 Tel.: 24133543 / 24109648

E-mail : padmashaliyuvaksangh@gmail.com www.padmashaliyuvaksangh.org



## పద్మ ప్రకాశం

నవంబర్ 2015 - ఏప్రిల్ 2016

సంపుటి - 1 ● సంచిక - 2



**సంపాదకీయ వర్గం**

శ్రీ బుదారపు రాజారాం

శ్రీ తిరందాస్ సత్యనారాయణ

శ్రీ ముశం నారాయణ

**ప్రకాశకులు**

**పద్మశాలి యువక సంఘం,**
నాయిగాం

**ఆనబత్తుల ప్రమోద్**
ట్రస్టీ – చైర్మన్

**శ్రీమతి బోగ కళవతి**
మేనేజింగ్ ట్రస్టీ

**కోడి చంద్రమౌళి**
అధ్యక్షులు

**కస్తూరి సుధాకర్**
ప్రధాన కార్యదర్శి


**ఈ సంచికలో....**


- ➩ జరిగిన కార్యక్రమాలు
- ➩ జరుగుతున్న కార్యక్రమాలు
- ➩ కవితలు, కథలు
- ➩ వింతలు విశేషాలు
- ➩ వ్యాసాలు.... వార్తలు
- ➩ జోక్సు.... కార్టూన్‌లు...

ఇంకా... మీకు నచ్చేవి...
మీరు మెచ్చేవి...!


## సంపాదకీయం

### పద్మశాలి కులభాందవులకు దసర, దీపావళి శుభాకాంక్షలు !!!

ఉదరణ పోషణకై బతుకు దెరువు కొరకై పద్మశాలియులు స్వరాష్ట్రాన్ని విడిచి కొన్ని దశాబ్దాల క్రితం ముంబయికి వలస వచ్చి యుండిరి. మగ్గంపై నేత నేయడం మన కులవృత్తి. కావున బట్టల మిల్లులలో వీవర్‌గా పనిచేయుటకై సునాయసంగా ఉద్యోగాలు లభించెను. తద్వారా ముంబయిలో పద్మశాలీయుల సంఖ్య గణనీయంగా పెరిగెను. కాని వారు అనైక్యంగా ఉండడం చేత మన తెలుగు భాషను మన సాంప్రదాయాన్ని విస్మరించే పరిస్థితి ఏర్పడినజి. ఇటువంటి పరిస్థితిలో పెద్దలు ముందుకు వచ్చి పలు సంఘాలు ఏర్పరిచినారు.

పద్మశాలి జాతి అభివృద్ధి కాంక్షించి 1938లో నాయిగాంలో పద్మశాలి యువక సంఘం ఏర్పరిచినారు. ఏడు దశాబ్దాలకు పైన సమాజ సేవ చేస్తు పూర్వులు చూపిన బాటలో నడుస్తు తెలుగు భాషను అభివృద్ధి పరిచే ధ్యేయంతో సంఘం, సోదర సంఘాలతో కలిసి పని చేస్తున్నది. ఆనాడు తెలుగు భాషను భోదించుటకై తెలుగు పాఠశాలలు ఏర్పడినవి. తెలుగు ప్రింటింగ్ ప్రెస్‌లు అరుదుగా లభించే ఆకాలంలో కూడా "పద్మప్రకాశం" అను తెలుగు పత్రికను ముంబయిలో ప్రారంబించిన పూర్వీకులకు జోహార్లు... కాని పత్రికకు సరియైన పోషణలేక ఆగిపోయెను.

ఈనాడు అదే **పద్మప్రకాశం** పేరుతో పద్మశాలి యువక సంఘం అర్ధవార్షిక పత్రికగా వెలువరించుటకు సంకల్పించి యున్నది. ఈ మా ప్రయత్నాన్ని ప్రోత్సహించి అదరిస్తారని బావిస్తున్నాము.

మా ప్రథమ సంచికను (మే – అక్టోబరు 2015) సహృదయంతో ఆదరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

ఇట్లు
సంపాదకీయం

# మాజీ రాష్ట్రపతి

# కీ॥ శే॥ శ్రీ అబ్దుల్ కలాం



**జననం 15.10.1931,**

**నిర్యాణం సోమవారము 27.07.2015,**

కీ॥ శే॥ శ్రీ అబ్దుల్ కలాం తేది 15.10.1931 రోజున తమిళనాడులోని రామేశ్వరములో ఒక పేద ముస్లిం కుటుంబములో జన్మించారు. ఆయన తండ్రి ఒక పడవ యజమాని కలామ్ మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరో నాటిక్స్ ఇంజినీర్‌గా పట్ట భద్రులయ్యారు.

అనంతరం రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థలో కెరియర్‌ను ప్రారంభించారు. తర్వాత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో పని చేశారు. తొలి దేశీయ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్.ఎల్.వి-3) అభివృద్ధిలో ప్రాజెక్టు డైరక్టర్‌గా విజయ వంతముగా పని చేశారు. ఈ రాకెట్ ద్వార రోహిణి ఉపగ్రహాన్ని 1980లో దిగ్విజయముగా ప్రయోగించారు. రక్షణ, అంతరిక్ష పరిశోధనలో ప్రధానంగా దృష్టిసారించిన కలాం అనంతర కాలములో భారత క్షిపణి కార్యక్రమములో పూర్తిగా లీనమయ్యారు. ఆ కార్యక్రమాన్ని ఒక తపస్సుగా బావించారు. ఈ కార్యక్రమములోనే ఆయన నాయకత్వ పటిమ ఆవిష్కృతమైనది. తోటి శాస్త్రవేత్తలలో స్పూర్తిని  రగిలించి నిప్పుల వర్షం కురిపించే అస్త్రాలను అభివృద్ధి చేసి దేశ రక్షణకు తోడ్పడినారు. బాలిస్టిక్ క్షిపణులు, లాంచ్ వెహికల్ టెక్నాలజిలో చేసిన అపార కృషి ఆయనకు భారత క్షిపణి పితామహుడుగా కీర్తిని ఆర్జించి పెట్టింది మరియు ఆయనకు 1981వ సంవత్సరములో పద్మభూషణ్, 1990వ సంవత్సరములో పద్మవిభూషణ్, 1997వ సంవత్సరములో భారత రత్న, 1998వ సంవత్సరములో భారత ప్రభుత్వం నుండి వీర్ సావర్కర్ పురస్కారములు లభించాయి. ప్రపంచ వ్యాప్తంగా 40 విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లు ప్రధానం చేశాయి. చివరగా తేది 25.07.2002 రోజున భారత రాష్ట్రపతిగా ప్రమాణ స్వికారం చేసారు. అబ్దుల్ కలామ్ పూర్తి పేరు అవుల్ ఫకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం (ఎ.పి.జె. అబ్దుల్ కలామ్) గారు భారత జాతి ముద్దుబిడ్డ, క్షిపణి పితామహుడు, భారత రత్న గ్రహీత, మాజీ రాష్ట్రపతి, అగ్నిశిఖల రెక్కలతో నింగికెగసిన కర్మయోగి, భారతావనికి అనర్ఘ రత్నంగా భావితరానికి నిత్య స్పూర్తి ప్రధాతగా, బావిభారత భాగ్యోదయానికి నవ యువ శక్తుల్ని కార్యోన్ముఖుల్ని చేసిన ధీర్ఘదర్శి, లక్షలాది యువజనానికి కర్తవ్య భోధ చేసిన మహా నీయుడు దశాబ్దాల తరబడి పనే దైవంగా భావించి పరిశ్రమించి క్షిపణి వ్యవస్థల, అణుప్రయోగాలు, అంతరిక్ష విజయాల్లో తనదైన ముద్రవేసి అంకితము చేసిన ధన్య జీవి. రాజకీయాల్లో ఓనమాలు దిద్దక పోయినా రాష్ట్రపతిగా భాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎక్కడా రాజ్యాంగ స్వార్థం కనపరచకుండ ఎన్.డి.ఏ మరియు యు.పి.ఏ ప్రభుత్వ పాలకుల అతిపోకడల్ని సున్నితంగా మందలించి రాజ నీతిజ్ఞత చాటుకున్న మహానీయుడు. కీలక రంగాలపై సమగ్ర కార్యాచరణ ద్వారా లక్షసాధన సులభ తరమనీ, తలుచుకుంటే దేనినైన మనం సాదించ గలమని, స్థిర సంకల్పముతో ముందడుగేస్తే సాధించ లేనిది ఏది లేదని భావితరానికి భోదించిన స్పూర్తి ప్రధాత. విద్యార్థులకు ముఖ్యంగా చిన్నారులకు భోదించడమంటే ఎనలేని ఆసక్తి కలవాడు పెద్దపెద్ద కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి అని ఆయన ఇచ్చిన పిలుపు కోట్లమంది విద్యార్థులలో స్పూర్తిని నింపింది. స్వప్నాల్ని కని వాటిని సాధించే తెగువ కనబరచాలంటూ భోదించిన గురువర్యులు తాను పొదుపు చేసుకున్న మొత్తాన్ని పల్లెల్లో, పట్టణ సౌకర్యాల కల్పన పధకానికి విరాళమిచ్చేసి తనకంటు ఏమి మిగుల్చు కొనక నిజాయితితో దేశభక్తి విలువలే పంచ ప్రాణాలుగా భావించి నేటి తరానికి నూరి పోసిన అసామాన్యుడు, కడు పేదరికములో పుట్టి తాను కొట్టు మిట్టాడిన పేదరిక శృంఖలాల నుంచి భారత ధాత్రికి విముక్తి ప్రసాదించాలన్న సురుచిర స్వప్నం సాక్షాత్కారానికి జీవితాన్నే ధారపోసిన ఒక వివేక వంతుడైన రాజనీతిజ్ఞుడిని, ఒక గొప్ప శాస్త్ర వేత్తను, నిజమైన జాతీయ వేత్తను యావత్తు దేశం కోల్పోయింది. అట్టి మహాత్ముడికి స్మృత్యంజలి ఘటిస్తున్నాం. అదే విధముగా తేది 15 అక్టోబర్ జన్మదిన శుభాకాంక్షలతో స్మరించుకుంటు నివాళులు అర్పిస్తున్నాము.

**- తిరందాస్ సత్యనారాయణ**



# బతుకమ్మకు ప్రపంచఖ్యాతి



దసరా నవరాత్రులకు సమానంగా తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబరం సందడి చేస్తుంది. గ్రామీణ సంస్కృతి, జానపదుల ఆచారాలకు గుర్తింపుగా మహాలయ అమవాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు కనుల విందుగా కనపడుతుంది. తొమ్మిది రోజులు తొమ్మది వరసలుగా ఒక తట్టిలో రకరకాల పూలను పేరుస్తారు.

ఆ పేర్చిన పూల చివరి అంతస్తులో తమలపాకులో పసుపుతో తయారు చేసిన గౌరమ్మను ప్రతిష్ఠిస్తారు. దీనినే బతుకమ్మగా పూజిస్తారు. ఆ పేర్చిన బతుకమ్మ చుట్టూ మహిళలు "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అంటూ లయబద్ధంగా చప్పట్లు కొడుతు అడుగులు వేస్తూ ఆడుతారు. గౌరిదేవి లీలలు పేర్కొంటు పాటలు పాడుతారు. ఆట పాటల తరువాత ప్రతి రోజు బతుకమ్మను చెరువులలో నిమజ్జనం చేస్తారు. ఈ తొమ్మది రోజులూ పార్వతీ దేవి లీలలను తలపించే పాటలు పాడుతారు. తొమ్మిదవ రోజు "సద్దుల బతుకమ్మ" పండగను సాగనంపు పాటలుగా పాడుతారు. మహిషాసురుడితో యుద్ధం చేసి దుర్గాదేవి సొమ్మసిల్లింది. మహిళలు సేవలు చేసిపాటలు పాడారు. తొమ్మిదో రోజ దుర్గాదేవి సేద తీరిన తరువాత ఉగ్రశక్తిగా రూపం దాల్చి మహిషాసురుణ్ణి హతమార్చి ప్రజలకు నూతన జీవితాన్ని ప్రసాదించింది. అందరికి చల్లని బతుకునిచ్చిన అమ్మకాబట్టి ఆమెను "బతుకమ్మ"గా పూజిస్తారు.

మన తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి ప్రతీకగా నిలుస్తున్న ఈ పండగను రాష్ట్రస్థాయిలో జరపాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పండగ రోజును సెలవు దినంగా ప్రకటించింది. బతుకమ్మ నవరాత్రులు రాష్ట్రమంతటా పండగ వాతావరణంలో తేలియాడుతు విజయవంతంగా జరిపినారు

ఈ పండగను ముంబయి నగర నివాసులు కూడా ఘనంగా నిర్వహించాలనే ఉత్సాహంతో సన్నాహాలు చేయుట హర్షనీయం. వివిద కులాల సంఘాలు వారి వారి సంఘాల ద్వారా పండగ కార్యక్రమాలు చేయుటకై ఉపక్రమించిరి.

నాయిగాంలోని పద్మశాలి యువకసంఘం మహిళలు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా బతుకమ్మ పండగను బ్రహ్మాండంగా చేయుటకై కార్యోన్ముఖులై తేది 12.10.2015 సోమవారం ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై తేది 20.10.2015 మంగళవారము సద్దుల బతుకమ్మ ఉత్సవం వరకు మహిళలందరు పండగను కనుల విందుగా చేసినారు.

తెలుగు జనులందరికి 'బతుకమ్మ పండగ' శుభాకాంక్షలు....

– బుదారపు రాజారాం








# సుఖ జీవితమునకు సూక్తులు

**నేటి రోజులలో ఒక కుటుంబము ప్రశాంతముగా, ఆనందముగా జీవితము గడపడానికి పాటించ వలసిన కొన్ని నియమములు.**

కోడలు మన ఇంటికి వచ్చినది అంటే మన వంశాభివృద్ధి చేయడానికే గదా? జన్మనిచ్చిన తల్లి దండ్రులను మరియు తోబుట్టువులను తన కుటుంబ సభ్యులను అందరిని వదిలి భర్తను నమ్మి ఆ కుటుంబమును ఉద్ధరించడానికే వస్తుంది. అటువంటప్పుడు ఆమెను గౌరవించడం మన కుటుంబ సభ్యుల భాధ్యత. ఆమెను ప్రేమతో మనము ఆదరించినప్పుడు ఆమె కూడ అందరియందు ప్రేమతో ప్రవర్తించ గలదు.

ముఖ్యముగా అత్తగారు, కోడలు యొక్క స్వభావము మరియు ఆమె అలవాట్లు, ఆమె పుట్టింటి అచారవ్యవహారములు తెలుసుకొని ఆమెకు మన యొక్క ఇంటి ఆచారములు, మన పద్ధతులు తన బిడ్డగా బావించి నేర్పుకోవలెను. కోడలు పుట్టింటి వారిని గౌరవించినట్లుగా మెలుగ వలెను. కోడలు అత్తింటికి వచ్చిన తరువాత ముందుగా ఆ ఇంటి కుటుంబ సభ్యుల అందరి అలవాట్లు తెలుసుకొని వారికి నచ్చినట్లుగా నడుచుకో వలెను. తన పుట్టింటి పద్దతులకు ఇక్కడి ఆచార వ్యవహార పద్దతులకు గల తేడాను గ్రహించి వారికి నచ్చినట్లుగా ప్రవర్తించ వలెను. అత్తయందు తల్లి ప్రేమ భావంతో మెదిలినప్పుడే ఆమె బిడ్డగా చూడగలదు. ఈ సత్యమును ముందుగా తెలుసుకో వలెను. అడబిడ్డలతో ప్రేమతో మెలగవలెను.

కోడలు కాపురమునకు వచ్చిన కొద్ది కాలములోనే భర్తతో వేరు కాపురము కోరకూడదు. ఎట్టి పరిస్థితులలో కూడ పుట్టింటి గొప్పలు చెప్పుకో కూడదు. అత్తగారి మనసులో నా కోడలు మంచిదనే బావన సంపాదించవలెను. తన భర్తను ఆయన తల్లిదండ్రుల సంతానధర్మమును పాటించుటకై భర్తతో సహకరించవలెను. భర్త కుటుంబ సభ్యుల యొక్క ఆర్ధిక సంభందిత విషయములు వచ్చినప్పుడు విశాల మనస్సుతో ఆలోచించి ఉచిత సలహాలు ఇవ్వవలెను. అత్త, మామల ఆరోగ్య విషయములో మాత్రము చాల జాగ్రత్తగా వారికి బాధ కలుగ కుండా సేవలు చేయవలెను. అత్తింటి విషయములు తన పుట్టింటిలో చులకనగా చెప్పకూడదు.

1. భర్తకు కోపము వచ్చినప్పుడు, చీకాగుగా యున్నప్పుడు భార్య శాంతము వహించవలెను. భార్యకు కోపం, చీకాగుగా యున్నప్పుడు భర్త శాంతము వహించ వలెను. ఇది ఇద్దరికి ఎంతో మంచిది. దీని వలన సమస్యలు పెరగవు తరవాత ఇద్దరు ప్రశాంతంగా ఆ విషయమును చర్చించి వెంటనే సమాదానం చేసుకోవడం చాల మంచిది.
2. ఇంటిలోని ఏ సమస్య అయినా భార్యా, భర్తలకు సంభదిచినది కావున ఇద్దరు ఆ సమస్యను కలిసి ఆలోచించ వలెను. తామిద్దరు ఒకటేనని వేరు కాదని బావించవలెను.
3. వివాహము కుదిరేటప్పుడు జిల్లాలు వేరైనప్పుడు వారివారి సాంప్రదాయములు ఇద్దరు తెలుసుకొని ఒకరికి ఒకరు అనుగుణముగా నడుచుకో వలెను. తిరిగి సమస్యలు వచ్చేటట్లు మెలగ కూడదు.
4. బార్య, భర్తలకు ఏ విషయముపైన కాని అనుమానములు వచ్చినచో దానిని వెనువెంటనే చర్చించి శాంతంగా పరిష్కరించుకో వలెను. కాని దానిని భూతద్దములో చూచినట్లుగా జరిగితే అది వారికి కాలకూట విషముగా మారును, ఇది వారి కుటుంబమునకు చాల చేటు కాగలదు.
5. ప్రతి స్త్రీ వివాహము అయిన తరువాత పుట్టింటికి వెళ్ళినప్పుడు ఆనందముగా 4 రోజులు గడుప వలెను. కాని ఆ ఇంటి కోడల్లపై అధికారము చేలాయించ కూడదు. ముఖ్యముగా ఆ ఇంటిలో జరిగే ఏలాంటి సమస్యలకు తాను కారకురాలు కాకూడదు. అట్లు జరిగినచో ఆమె గౌరము తగ్గును, ఆమె తన అత్తింటికి తిరిగి వెల్లిన తరువాత ఆమె తల్లి, దండ్రులకు కూడ కష్టము కల్గును.

6. ప్రతి పురుషుడు వివాహము అయిన తరువాత తన అత్తగారి ఇంటిలోని కష్ట, సుఖాలను మరియు ఆర్థిక విషయములో అర్థము చేసుకొని మెలగ వలెను, కాని వారికి ఒక సమస్యగా (బాదకుడుగా) కా కూడదు. అట్లు జరిగినచో తన బార్యను కూడ కష్టపెట్టిన వారు కాగలరు మరియు అత్తింటిలో గౌరము కోల్పోవుదురు.

7. బార్య, భర్తలు ఇద్దరు ఉద్యోగస్తులు అయినప్పుడు ఉమ్మడి కుటుంబముగా ఉన్నప్పుడు ఇద్దరు కలసి అన్యోన్యంగా గడపడానికి వీలు కల్పించుకోవలెను. అప్పుడు ఇద్దరు ప్రేమతో కష్టసుకాలను నిస్సంకోచంగా దాపరికం లేకుండా ఒకరికొకరు చెప్పుకోవలెను.

8. ప్రతి ఒకరికి తప్పులోప్పులు జరుగు చుండును, కావాలని తప్పులు చేయకూడదు. అట్లే భార్య భర్తల మధ్య తప్పు ఒప్పులకు చిన్న చిన్న విషయములకు క్షమాపాణలు అడుగుకో కూడదు. సర్దుకోవలెను. క్షమాపణల వలన మనస్సుకు బాద కలుగును. తరువాత అది మనసులో రగులుచుండును కావున అంత వరకు పోనీయకుండా ముందే జాగ్రత్త పడడం ఇద్దరికి మంచిది. కొన్ని సమయములలో సందర్భానుసారముగా ప్రేమతో ఎదుటువారి సంతోషము కోరకు "స్వారి" అనడం మంచిది. చాల వరకు భర్యాభర్తలు ఒకరి తప్పులు ఒకరు ఏంచుకోకుండా ఒకటిగా బ్రతకడం చాల మంచిది.

9. భార్య భర్తలు ఇద్దరు వారి వారి అత్తమామలను తన తల్లిదండ్రులుగా బావించి చూచినప్పుడు ఆ పుణ్యము వారికి తప్పకుండా దక్కుతుంది.

ప్రతి మనిషి "పరిస్థితులకు అనుగుణముగా నడుచుకోవలెను" అట్లు నడుచుకున్న వారికి ఎలాంటి కష్ఠములు ఎక్కువగారావు. ఒక సమయములో వచ్చినా అంతగా మనసుకు బాద కలిగించవు.

"నీవు తొలి శ్వాస తీసుకొని ఏడుస్తావ్
తుది శ్వాస విడుస్తూ ఏడిపిస్తావ్
రెండు ఏడుపుల మధ్య నవ్వుతు
నవ్వించే కాలమే నీ జీవితం"

స్త్రీ అనగా లక్ష్మీస్వరూపము
ఆమె కన్నీటి బిందువులుఇంటిలో పడుట అశుభం
ఆ కన్నిటి దారలే దరిద్ర దేవతకు స్వాగతం చెప్పుతుంది
ఆ కన్నీటి దారలతోనే లక్ష్మిమాత జారుకుంటుంది జాగ్రత్త

– ముశం నారాయణ

## సంఘ సభ్యులకు మనవి

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గాని మారితే వెంటనే సంఘ కార్యాలయములో తెలుప వలెను.
- "పద్మ ప్రకాశం" అర్థవార్షిక పత్రిక ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు వ్రాసి పంపండి. ప్రచురణకు అర్హత కలిగిన వాటిని అవసరమనిపిస్తె చిన్న చిన్న మార్పులు చేసి ప్రచురిస్తాం
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్య లాంటి రంగాల్లో ఏదైన అవార్డులు పొందినట్లయితే మాకు తెలపండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి, అవసరమనుకుంటే ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.




## ఆనందం

అనుకున్నది జరిగితే
ఆనందమెందులకు
అనుకోనిది జరిగితే
విషాద మందులకు...

అనుకున్నది జరగలేదని
అప్పుడే అలసిపోకు
అనుకోనిని జరిగినదని
అప్పుడే ఆరిపోకు

అనుకున్నది వెంటనే జరిగితే
ఆనందానికి విలువుండదు
అనుకోనిది జరిగిందని
బయమెందులకు ?
అది క్షణికమే......

* * *

# జరిగిన కార్యక్రమములు

## తేది 13.04.2015, సోమవారము, పిల్లలకొరకై యోగ శిభిరము







తేది 13.04.2015, సోమవారము రోజున సంఘం ఆధ్వర్యమున వేసవి సెలవులలో పిల్లల గురించి యోగ శిభిరము శ్రీ అంభికా యోగా కుటీరము ఆధ్వర్యంలో ప్రారంభించనైనది. ఇందులో అధిక సంఖ్యలో పిల్లలు పాల్గొన్నారు. ప్రతిరోజు ఉదయం 8.30 గంటల నుండి 9.30 గలంట వరకు యోగ శిభిరం జరిగినది. ఈ శిభిరములు 14 రోజుల పాటు సాగినది శిభిరంలో అనేకమంది విద్యార్థులు యోగా శిక్షణ పొందారు. క్రమం తప్పకుండా చేసే యోగా వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడే యోగా శిభిరం ఏర్పాటు చేయడంపై శ్రీ అంభిక యోగా కుటీర్ ప్రతినిధులు అభినందించారు. రెండు వారాల వ్యవధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వబడినవి.

## తేది 17.04.2015, శుక్రవారము, సంఘ స్థాపన దినోత్సవ వేడుకలు





తేది 17.04.2015, శుక్రవారము రోజున మొట్ట మొదటి సారిగా సంఘ స్థాపన దినోత్సవము జరుపు కొన్నాము. ఇట్టి సంధర్భములో ఈ క్రింది కార్యక్రమాలు జరిగినవి.

**ఉదయం 9.00 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు** ⇨ **పద్మశాలి జాతర (మేళా)** ఇందులో వివధ వస్తువులు, ఆహార పదార్థములు, ఆటవస్తువుల (గేమ్స్) ప్రదర్శన, అర్థిక వ్యవహార ప్రకటనలు జరిగినవి.

**సాయంత్రము 5.00 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు** ⇨ **స్వరమాధురి సంగీత లహరి** సినీ సంగీత విభావరిలో ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి





**"పద్మప్రకాశం"** అను పేరుతో పద్మశాలి కులబాంధవుల అర్ధవార్షిక మొదటి పత్రిక ముఖ్య అతిథి శ్రీ సైవ రాములు, ముంబయి ప్రాంతీయ పద్మశాలి సంఘం అధ్యక్షుల గారి శుభహస్తములతో ఆవిష్కరించ బడినది. ఇట్టి పద్మప్రకాశం పత్రికకు సంపాదకీయ వర్గముగా శ్రీ బుధారపు రాజారాం గారు శ్రీ తిరందాసు సత్యనారాయణగారు, శ్రీ ముశం నారాయణగారు నిర్వహించు చున్నారు.

అదే సందర్భములో మన సంఘ వ్యవస్థాపకులైన దివంగత తొమ్మిది మంది సభ్యులను "నవరత్నాలు" గా గుర్తించి వారికి "ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ" అను బిరుదును బహుకరించి బాపూజీ చిత్ర పఠము, ఒక మెమోంటో ప్రదానం చేసి, శాలవకప్పి ఈ దిగువ పేర్కొన వ్యవస్థాపకులు స్వర్గస్తులు కావడంతో అందుబాటులోఉన్న వారి కుటుంబ సభ్యులను సత్కరించనైనది.




భిరుదు గ్రహీతుల పేర్లు –

- కీ॥ శే॥ **శ్రీ గుర్రపు వీరయ్య నాగయ్య**
- కీ॥ శే॥ **శ్రీ మునిగపట్ల నారాయణ పాపయ్య**
- కీ॥ శే॥ **శ్రీ ఉడుత రామయ్య లక్ష్మణ్**
- కీ॥ శే॥ **శ్రీ కోమటి వెంకయ్య రామయ్య**
- కీ॥ శే॥ **శ్రీ అంకాల రాజారాం గంగారాం**
- కీ॥ శే॥ **శ్రీ చాకిలేటి వీరయ్య నారాయణ**
- కీ॥ శే॥ **శ్రీ గోళ్ళ శివరాం రామచంద్రయ్య**
- కీ॥ శే॥ **శ్రీ క్యాతం నాగయ్య రామయ్య**
- కీ॥ శే॥ **శ్రీ నల్ల రామయ్య బాలయ్య**



అలాగే **ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటము** ముంబయిలోని పలు పద్మశాలి సంఘాలకు వితరణ చేయటము జరిగినది.






## తేది 20.04.2015, పిల్లల వేసవికాల నృత్య శిభిరము





తేది 20.04.2015 సోమవారము నుండి 13.06.2015 వరకు పిల్లల కొరకై వేసవికాల నృత్య శిభిరములు ప్రారంబించనైనది. ఇందులో 92 మంది పిల్లలు పాల్గొన్నారు. ప్రతి రోజు 9.00 గంటల నుండి 10.00 గంటల వరకు శిభిరము జరిగినది. దీని సమారోపన సదస్సు 14.06.2015 నాడు సంఘం ప్రక్కన ఉన్న **శ్రీకృష్ణ హాల్‌లో** జరిగినది. ఇ కార్యక్రమమునకు వందలాది మంది పిల్లలు, పెద్దలు హాజరైనారు. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అథితిగా మారాఠీ చిత్ర కళాకారిని **అదిథి సారంగదార్** హాజరైనారు. ఈ శిభిరములో నేర్చుకున్న పిల్లలు నృత్యకళను వచ్చిన అథితుల ముందు మరియు పెద్దలముందు ప్రదర్శించి అందరిని అకట్టుకున్నారు. మన సంఘ ప్రముఖులు వచ్చిన అథితులను సత్కరించి, పిల్లలకు ఉత్సాహపూరిత సందేశము అందించినారు.

## తేది 21.06.2015, ఆదివారము, ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు





తేది 21.06.2015 ఆదివారము రోజున సాయంత్రం 6.00 గంటలకు ప్రపంచ యోగా దినోత్సవ నిమిత్తముగా యోగ శిభిరములు ప్రారంబించానైనది. ఇట్టి కార్యక్రమములో స్త్రీ పురుషులకు కొత్త క్లాసులు (12 వారములు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు) యోగా క్లాసులు మరియు స్త్రీల కోరకై ప్రత్యేక యోగా క్లాసులు ప్రతి శనివారము (12 వారముల పాటు) నిర్వహించనైనది.






దృడమైన నిశ్చయంతోనూ, కఠోరమైన శ్రమతోనూ అత్యుత్తమమైన దాన్నే ఆశించి, ఆత్యున్నత స్థాయికి చేరుకుందాం. జయం సాధించాలంటే మీకు అమితమైన పట్టుదల, అమితమైన సంకల్ప శక్తి కావాలి. పట్టుదల కలిగిన జీవుడు, "నేను సముద్రాలను త్రాగివేస్తాను, నా సంకల్పశక్తితో కొండల్ని పిండికొట్టగలను" అంటాడు. అటువంటి శక్తిని, అటువంటి సంకల్పాన్ని కలిగి వుండండి. కష్టపడి పనిచెయ్యండి, మీ గమ్యాన్ని చేరు కుంటారు

**– స్వామి వివేకానంద**

## తేది 15.08.2014, శనివారము ఉ॥ 9.00 గం॥ 69వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







తేది 15.08.2014 శనివారము రోజున 69వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున, రాష్ట్రీయ ధ్వజారోహణము సంఘ కోశాధికారి శ్రీ జిల్లా పురుశోత్తం గారి శుభహస్తములచే జరిగినది. ఈ కార్యక్రమమునకు సంఘ సభ్యులు, జ్ఞాతి భాందవులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు పద్మశాలి యువక సంఘ ఫ్రి ప్రైమరి స్కూలు బాల బాలికలు పాల్గొని ఇట్టి కార్యక్రమమును విజయవంతం చేసినారు.

## తేది 15.08.2014, శనివారము సా॥ 6.00 గం॥ విద్యార్థిని మరియు విద్యార్థులకు ప్రతిభా పురస్కారములు





తేది 15.08.2014 శనివారము రోజున సాయంత్రము 6 గంటలకు సంఘ భవనములో విద్యార్థిని మరియు విద్యార్థులకు ప్రతిభా పురస్కారములు మరియు స్కాలర్‌షిప్‌లు ఇచ్చి సన్మానము చేయడం జరిగినది. ఇందులో SSC / HSC, Degree, Post Graduation మరియు Diploma లో 2014-2015 (Acadamic Year) సంవత్సరములో ఉత్తీర్ణులైన పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారములు మరియు స్కాలర్‌షిప్‌లు (Scholarship) ఇచ్చి సన్మానము చేయబడినది. దీనలో ముఖ్య అతిథిగా శ్రీ ఆశోక్ రాజగిరి, Bcom,(Hons.) FCA, శ్రీ కోట శ్రీనివాస్, Mcom, FCA,DISA (ICA), శ్రీ బోడ కుమారస్వామి, Bcom., FCA లుహజరైనారు. ఈ కార్యక్రమములో విద్యార్థులకు వారి భవిష్యత్ గురించి మార్గ దర్శనము ఇవ్వడము జరిగినది. ఈ కార్యక్రమంలో 160 విద్యార్థులకు బహుమతులు మరియు 19 బీధ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు యివ్వబడినవి. ఇందులో SSC - 76, HSC - 58 మరియు Degree, Diploma - 26 మంది విద్యార్థులకు సన్మానము జరిగినది.







## తేది 29.08.2015, శనివారము ఉ॥ 9.00 గం॥ లకు ఘనంగ జరుపుకున్న గాయత్రి ధారణ వేడుకలు





పద్మశాలి యువక సంఘం, ఆధ్వర్యమున తేది 29.08.2015 శనివారం రోజున ఉదయం 9.00 గంటలకు మంగళవాయిద్యములతో సంఘ మేనెజింగ్ ట్రస్టీ శ్రీ అనబత్తుల ప్రమోద్ గారి శుభహస్తములతో పద్మశాలి జ్ఞాతి ధ్వజారోహణము జరుపబడినది. తర్వాత మార్కండేయ మహాముని పూజ, యజ్ఞము జరిగినది. ఆ తర్వాత యజ్ఞోపవీత ధారణకు వచ్చిన సభ్యులకు జంజిరాలు పంచడము జరిగినది. అదే రోజు మొట్ట మొదటి సారిగ ఒకేషనల్ కంప్యూటర్ కోర్సు గురించి ఐదు కంప్యూటర్లు తెచ్చి ప్రారంభించనైనది. ఈ కంప్యూటర్లతో కొత్త కంప్యూటర్ క్లాసెస్ అతి తొందరలో ప్రారంభించ బడును.

## తేది 12, 17, 18 మరియు 20.10.2015, బతుకమ్మ పండగ వేడుకలు






తేది 12.10.2015 సోమవారము మరియు తేది 20.10.2015 మంగళవారము రోజున మన జ్ఞాతి అమ్మాయిలు మరియు స్త్రీలకు మన తెలంగాణ సంస్కృతి ఔన్నత్యాన్ని నిలబెట్టాలని బతుకమ్మ పండుగ వేడుకలు ఎంతో ఘనంగా స్త్రీలు మరియు అమ్మాయిలు “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో” అని ఎంతో వైభవంగా అడి, పాడి హాజరయిన వారందరిని ఆనందింప జేసిరి.

| | | |
|---|---|---|
| **12.10.2015** | - | ఎంగిలి పువ్వు బతుకమ్మ |
| **17.10.2015** | - | దాండియా మరియు గర్బా నృత్యాలు |
| **18.10.2015** | - | పువ్వుల రంగోళి హస్తకళ కార్యక్రమము |
| **20.10.2015** | - | సద్దుల బతుకమ్మ |

గుజరాత్‌లో ప్రఖ్యాతి గాంచిన దాండియా / గర్బా నృత్యం తేది 17.10.2015 శనివారము రోజున, బ్రహ్మాండముగా ప్రదర్శింప బడినది. ఇందులో జ్ఞాతి సౌభాగ్యవతులు, బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయము చేసినారు.

తేది 18.10.2015 ఆదివారము రోజున, పువ్వులతో రంగోళి (ముగ్గులు) మరియు హస్తకళ కార్యక్రమము నిర్వహించ బడినది. ఇందులో జ్ఞాతి అమ్మాయిలు, సౌభాగ్యవతులు, అధిక సంఖ్యలో పాల్గొని రంగు రంగుల పువ్వులతో ఎంతో చక్కనైన ముగ్గులు వేసి వచ్చిన వారిని అకట్టుకున్నారు.

### తేది 03.08.2014, ఆదివారము సా॥ 5.30 గం॥లకు ఉచిత మేడిటేషన్ (ధ్యానం) శిభిరం






### తేది 25.11.2014, మంగళవారము నేత్ర పరీక్ష శిభిరము (మదుమోహ (డయబెడిస్)) ఉన్నవారికి







### తేది 21.12.2014, ఆదివారము వైద్య శిభిరము (మోకల్ల నొప్పి, ఎముకల డెన్సిటి)







# Padmashali Yuvak Sangh, Mumbai (Regd.)

## తేది 21.12.2014, ఆదివారము వైద్య శిభిరము (మొకల్ల నొప్పి, ఎముకల డెన్సిటి)







## తేది 21.06.2015, ఆదివారము ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు






## తేది 04.07.2015, శనివారము, మహిళల కొరకై ప్రత్యేక యోగ శిభిరము

పద్మశాలి యువక సంఘం ఆధ్వర్యమున శ్రీ అంబికా యోగ కుటీర్ ద్వార యోగ దినోత్సవము వేడుకలు సందర్భంగా మహిళల కొరకై ప్రత్యేక యోగ శిబిరము తేది 04.07.2015, శనివారము రోజున ప్రారంభించనైనది. ఈ శిభిరము 12 వారములు ప్రతి శనివారము



రోజున జరుగునని సంఘ కార్యదర్శి శ్రీ కస్తూరి సుధాకర్ తెల్పినారు. రాబోవు రోజుల్లో మహిళల గురించి మెడిటేషన్ మరియు మోటర్ సైకలు ట్రేనింగ్ కోర్సు ప్రారంభించ గలము అని మహిళ మండలి అధ్యక్షురాలు శ్రీమతి బోగ కళవతి గారు తెల్పినారు. ఈ యొక్క శిభిరంలో మహిళమండలి వారు 80 మంది హజరైనారు. ఈ శిభిరానికి మహిళ మండలి ఉపాధ్యక్షురాలు శ్రీమతి సీత రాధ మరియు యోగా గురువు శ్రీమతి లమ్‌తూరే మరియు వేణు గోపాలుగారు ఈ శిభిరమునకు యోగ గురువులుగ యుండిరి.





# పరశురాముని ప్రతిభ

సీ॥ మృత్యుంజయుని చేతి మేటి కోదండంబు బట్టి గల్గిన బహు బలుడెవండు
కదనరంగమునందు కార్త వీర్యార్జును హతమొనర్చిన మహోన్నతుడెవండు
సకల రాజుల నిర్వదొక మారుశోధించి చెండాడినట్టి వీరుడెవండు
ధారుణీశుల రక్త ధారలచే పితృ తర్పణం బొసగిన ధన్యుడెవడు.

గీ॥ రేణుకా జమదగ్ని ధాత్రీ సురులకు
బుట్టె భృగమౌని వంశాన బట్టె పరుశు
వఖిల జగముల వణకించె నప్పుడాది
భీమ సముడైన భార్గవ రాముడతడు

ఉ॥ మౌని కులాన నైన ఘన మాన్యత గాంచిన శూరుడుండడె
యౌను జగత్ప్రసిద్ధుడితడంచు సురల్ వినుతించి కైవడిన్
తానొక గండ్ర గొడ్డలి ప్రతాపముచే ధరియించి యుగ్రమున్
మానక సంచరించె శతమన్యుని మించిన ధైర్యశాలి యై.

చ॥ మునుల జయింప శక్యమే త్రిమూర్తులకైన సురేంద్రుకైన
సన్ముని వరుడింద్ర వైభవము ముంచె సముద్రములోను నొక్కరుం
డ నలుని సర్వ భక్షకుడ వౌదువటంచు శపించె దాప సుండను
పమ శక్తి నింకొక మహర్షి ముదంబున గ్రోలె నంబుధుల్

సీ॥ భృగు మహాముని ముద్దు బిడ్డనిచ్చుట చేత హరి మాగృహంబున కల్లుడాయె
అల్లుని సోదరుండగుటచే పార్వతీ ప్రాణేశ్వరుడు మాకు బంధువాయె
హరినాభి కమలాన నవతరించుట జేసి యంబుజాసనుడు మాకాప్తుడాయె
అసుర వంశారాతి కగ్రజుండగుటచే సురనాయకుండు మాచుట్టమాయె

గీ॥ ఇనుడు భద్రావతీ దేవి జనకుడరయ
చంద్రుడాతని కత్యంత సన్నిహితుడు
వారు వీరన నేల గీర్వాణులెల్ల
దలపదగ్గరి ప్రేమ భాంధవులు మాకు

**– శ్రీ రాప్రోలు లక్ష్మీపతిగారు**
(మధురకవి, కోవికోకిల భిరుదాంకుతులు)
గ్రా॥ మం॥ తా॥ రామన్న పెట
జిల్లా నల్లగొండ, తెలంగాణవారు రచించిన
పద్మశాలి వస్త్రప్రశంసనుండి




### హోమ్ వర్క్

"డాడీ...! నా హోమ్ వర్క్ చేసిపెట్టవా...? అడిగాడు కొడుకు "పోరాబాబు ఇవతల మీ అమ్మ ఇచ్చిన నా హోమ్‌ర్క్ చెయ్యలేక చస్తున్నా !" వంటింట్లో అంట్లు తోముతున్న తండ్రి బదులిచ్చాడు.



### ఉపవాసం

"ఏం వదినా...! తీరిగ్గా కూర్చున్నావు. ఇవాళ బియ్యం ఏరే పనిలేదా ?" అని అడిగింది రమణి. "అబ్బే ఈ రోజు బియ్యం ఏరనవసరం లేదు" చెప్పింది కాంతం. "ఏ..... బియ్యంలో రాళ్లులేవా...? "కాదు ఈ రోజు నేను ఉపవాసం. మా ఆయనకేగా వంట!" అని అసలు సంగతి చెప్పింది కాంతం.

### హాస్పిటల్

డాక్టర్ – మాటపడిపోయిన పేషంట్ పరిస్థితేంటి ?
నర్స్ – ఇవాళ ఉదయం కొద్దికొద్దిగా మాట్లాడడానికి ప్రయత్నించాడండీ !
డాక్టర్ – అలాగా... ఎం మాట్లాడాడేంటి ?
నర్స్ – ఇంత దరిద్రమైన హాస్పిటల్ నా జన్మలో చూల్లేదన్నాడండీ

### సిమ్ కార్డు మార్చేస్తా

"నేను సెల్ ఫోన్ అయితే నీవు సిమ్ కార్డువు" చెప్పింది ప్రేయసి
"యురేకా..." అంటూ కేకేసి ప్రేయసిని కౌగిలించుకోబోయాడు ప్రియుడు.
"ఓవర్ యాక్షన్ చేస్తే సిమ్ కార్డు మార్చేస్తా" వార్నింగ్ ఇచ్చింది ప్రేయసి.



# దేశం ఎటుపోతేనేం నేను మాత్రమే బాగుంటే చాలా నేస్తం?

– గుర్రపు కిషన్

పార్లమెంటు సమావేశాలు పార్టీగత స్వార్థాల్లో కొట్టుకుపోతే నాకేంటి
బార్డర్ వద్ద వీరజవానుల తలలు తెగ్గోసుకు పోతే నాకేంటి
నా తలమాత్రం సలామతుగా ఉంటేచాలు నేస్తం
దేశం ఏమైపోతేనేం నేనుమాత్రమే బాగుండాలనుకుంటే చాలునేస్తం॥2॥

పాకిస్తాన్ ఎందరెందరో కసాబ్‌లను పంపితే నాకేంటి
దొరికింది ముగ్గురే, చచ్చింది నల్గురే, వారు చంపుతున్నది వందలు వేలు,
భారత పౌరసత్వాన్ని కప్పుకొన్న వందల ఆంతరంగిక కసాబ్ల సంగతేంటి ?!
దేశం ఏమైపోతేనేం నేనుమాత్రమే బాగుండాలనుకుంటే చాలు నేస్తం! ॥2॥

భారత భూభాగంలో పాక్ జెండాలు ఎగరేస్తే నాకేంటి,
ఐ.ఎస్.ఐ.ఎస్. అంతర్జాతీయ ఉగ్రవాదం కాశ్మీర్లో వేళ్ళూతుంటే నాకేంటి,
వీకెండుకి పిజ్జాలు, బర్గర్లు తిని, హాయిగా ఓ పార్టీ నాకదేహాయి నేస్తం,
దేశం ఏమైపోతేనేం నేనుమాత్రమే బాగుండాలనుకుంటే చాలు నేస్తం! ॥ 2॥

ఆతంకవాదులకు ఉరిశిక్షనిచ్చిన సుప్రీంకోర్టు జడ్జి అంతుచూస్తామంటే నాకేంటి,
మనదేశ న్యాయదేవాలయాన్నే (సుప్రీంకోర్టు) పెల్చేస్తామన్నా నాకేంటి,
తొలకని కుండలా, నిమ్మకు నీరెత్తనట్లు చూడ్డంలోనే నాకు బడాయి
దేశం ఏమైపోతేనేం నేనుమాత్రమే బాగుండాలనుకుంటే చాలు నేస్తం! ॥ 2॥

చైనా మన ఆర్థిక అభివృద్ధికి అవరోధాలు సృష్టిస్తేనేంటి !
ఆతంకవాద ఫ్యాక్టరీ పాకిస్తాన్కు ఆజ్యం పోస్తే నాకేంటి!
వాట్సాపుల్లో సెల్లుకబుర్లు చెప్పేస్తూ ...
అణువంతైనా ఆచరించని ఉపదేశాలు చేస్తేనే నాకుహాయి.
దేశం ఏమైపోతేనేం నేనుమాత్రమే బాగుండాలనుకుంటే చాలు నేస్తం! ॥2॥

నరేంద్రమోదీజీ (మన ప్రధాని) విదేశీయాత్రల్లోనే ఎక్కువగా ఉంటే నాకేంటి,
అంతర్జాతీయ వేదికల్ని, మైత్రి బంధాల్ని బలోపేతం చేస్తుంటే నాకేంటి
సోషల్ సైట్లు గూగల్, ఫేస్బుక్ ఆఫీసుల్లో చైతన్యవంత ఉపన్యాసాలిస్తే నాకేంటి
దేశం ఏమైపోతేనేం నేనుమాత్రమే బాగుండాలనుకుంటే చాలు నేస్తం! ॥2॥

మట్టిని బంగారంచేసే పట్నంలో
నా పొట్ట నింపె రైతు పల్లెల్లో పస్తులుంటున్నాడట,
నా కిట్టీపార్టీలకయ్యే ఖర్చులాంటి అప్పులకే,
అసెంబ్లీ సాక్షిగా ఉరికంబమెక్కుతున్నాడట,
అయినా నాకేంటి, సుష్టుగాతిని అరక్కుంటే గోలీబిల్లలు వేసుకుంటేసరి....
దేశం ఏమైపోతేనేం నేనుమాత్రమే బాగుండాలనుకుంటే చాలు నేస్తం! ॥2॥

సిగ్గును కాపాడే వస్త్రాలను
మరమగ్గాలపై నేసి నాకిచ్చే నేతన్న,
అగ్గిపెట్టెలో ఇమిడేచీరను
నేసేనైపుణ్యంవున్నా, పూటగడపక,
నూలు దారాలనే ఉరితాళ్ళుగా చేసుకుని,
మగ్గాలపైనే మాయమౌతున్నాడట
దేశం ఏమైపోతేనేం నేనుమాత్రమే
బాగుండాలనుకుంటే చాలు నేస్తం! ॥2॥

కల చెదిరింది (పై విషయాలన్నీ కలలోకి వచ్చినవే)
నిన్నటి మత్తు ఇపుడిపుడే వదిలింది...
బార్డర్ క్షేమంగా ఉంటేనే నేనూ క్షమంగా ఉన్నట్లు...
ఆంతరంగిక సురక్ష,
ఆర్థికరంగం బాగుంటేనే నేనూ బాగున్నట్లు...
సరిహద్దుల్లో వీరజవాను, పొట్టనింపే రైతన్న,
సిగ్గును కాపాడే నేతన్న, అంర్థాంతరంగా వెళ్ళిపోతే ఎలా ?!
స్వయంగా సరిహద్దుకెళ్ళి బందూకెత్తంగా మరి....
నోట్లకట్టల్ని తినలేంగా మరి ....
రూపాయి నోటుతో బెత్తెడు మానాన్ని కాపాడుకోంగా మరి....
ఏదో ఒకటి చెయ్యాలి,
మనం వారి భారం కొంతైనా మొయ్యాలి ॥2॥

## వేమన శతకము



**చెప్పులోని రాయి, చెవిలోని జోరీగ**
**కంటిలోని నలుసు, కాలిముల్లు**
**ఇంటిలోని పోరు ఇంతింత గాదయా**
**విశ్వదాభిరామ వినురవేమ!**

తా॥ బాధలన్నీ ఒక్కమారే కల్గటం లోకస్వభావం, చెప్పులోరాయి, చెవిలో జోరీగ, కంటిలో నలుసు, కాలిలో ముల్లు, చిన్నవే అయినా వీటి వల్ల కలిగే బాధ ఎక్కువే. ఇంట్లో పోరు వీటి అన్నింటికంటె బాధాకరమైంది.

పిల్లల నీతి కథలు

# గురు సందేశం



ఒక రోజు గురువుగారు తన ప్రియశిష్యుడితో దగ్గరలో నున్న ఒక ఆడవిలో ప్రయణిస్తున్నాడు. నడుస్తూ నడుస్తూ ఒకచోట గురువుగారు నాలుగు మొక్కలను చూచాడు. అందులో ఒకటి అప్పుడే ఆకులు తొడుగుతున్న చిన్న మొక్క, రెండవది కొంచెం పెద్ద మొక్క, మూడవది దానికన్న కొంచెం పెద్దది, నాల్గవది చాలా పెద్ద చెట్టు. గురువుగారు తన శిష్యుడ్ని పిలిచి మొదటి మొక్కను చూపుతూ దాన్నిలాగేయమన్నాడు. ఆ పిల్లవాడు తేలికగా ఆ మొక్కను లాగేశాడు. ఇప్పుడు రెండో మొక్కను కూడా లాగేయ మన్నాడు. ఆ పిల్లవాడు కొంత కష్టపడి దానిని కూడా లాగేశాడు. మూడవ దానిని కూడా లాగమన్నాడు. తన శక్తినంతా ఉపయోగించి కష్టంతో దాన్నీ చాలా సేవపటికి లాగేశాడు. బాగా ఎదిగిన చెట్టును చూపుతూ ఇప్పుడు దీన్ని లాగేయడానికి ప్రయత్నించుమన్నాడు. ఆ పిల్లవాడు చెట్టు చుట్టూ రెండు చేతులు వేసి ప్రయత్నించినా చెట్టును కదిలించ లేకపోయాడు. అయినా గురువు మాటను కాదనలేక ప్రయత్నం చేస్తునే ఉన్నాడు. గురువు గారు శిష్యునితో ఇలా అన్నాడు "చూడు నాయనా! మన అలవాట్ల విషయంలో కూడా ఇలాగే జరుగుతుంది. చెడు అలవాట్లు పాత పడిపోతే వాటిని మార్చుకోవడం చాలా కష్టం. మొక్కైవంగనిది మానైవంగునా? అన్న సామెతలాగా ఉంటుంది. ఈ విధంగానే ఎంత ప్రయత్నించిన ఆ అలవాట్లు మనల్ని వదలిపోవు" అన్నాడు గురువుగారు. ఆ మాటలు విన్న శిష్యుడు ఎంతో సంతోషించాడు.

# రైతు త్యాగబుద్ధి



ఒక ఊరిలో ఒకరైతు ఉన్నాడు. అతని పేరు రామనాథం. ఆయన గొప్ప దయాగుణం కలవాడు. ఒకసారి కొండపైన తన పొలంలో వరికోసి కుప్ప వేస్తున్నాడు. నాలుగు రోజులుగా పని సాగుతున్నది. ఆ కొండ క్రింద కూడ పంట భూములున్నాయి. తన పొలంనుండి చూస్తే సముద్రం చక్కగా కనపడుతుంది.

అనాటితో కుప్పవేయటం పూర్తిఅయింది. ఇంటికి బయలు దేరుదాము అనుకున్నాడు. ఎందుకో సముద్రంవైపు ఒకసారి చూశాడు. సముద్రం నీరు ఒక్కసారిగా లోపలికి తగ్గిపోవటం గమనించాడు. అంటే వెంటనే పెద్ద ఉప్పెనలాగా సముద్రం పొంగి కొండ క్రిందనున్న భూముల్ని ముంచేస్తుంది అని తెలుసుకున్నాడు. క్రింద పొలాల్లో వందలాది కూలీలు పనిచేస్తున్నారు. వాళ్లకు రాబోయే ప్రమాదం తెలియదు.

వాళ్ళను కేకలువేసి పిలిస్తే అందరూ రారు. వాళ్ళ ప్రాణాలు ఎలాగైన కాపాడలని ముందు వెనుకా ఆలోచించకుండా వెంటనే తన వరికుప్పలకు నిప్పు అంటించి సహాయం కోసం కేకలు వేసి అందర్నీ పిలిచాడు. కూలీలు మంటలను చూసి రామనాథాన్ని కాపాడదామని క్రింద పొలాలలో పనిచేస్తున్న రైతులందరూ పని వదిలెసి గబగబా కొండెక్కారు. వాళ్ళను నవ్వుతూ సంతోషంగా ఆహ్వానించాడు. పైకి వచ్చిన వారికి ఆశ్చర్యం వేసింది. అపుడు క్రిందకు చూడమన్నాడు. ఆ రైతులందరూ చూస్తుండగా సముద్రం పొంగి తమ భూముల్ని మొత్తం ముంచేసింది. రైతులంతా కృతజ్ఞతభావంతో రామానాథంను అభినందించారు.

# అమ్మమాట



జలజల పారేనది ఒడ్డున ఉన్న చెట్టుపై కాకి గూడు కుట్టుకొని తన చిన్న చిన్న ముగ్గురు పిల్లలతో సంతోషంగా కాలం గడుపుచుండెను. ఒకనాడు కాకి తన పిల్లల మేతకోసం వెళ్ళి తిరిగి వచ్చు సమయంనకు మూడు పిల్లలలో ఒక పిల్లగూటి నుండి తల బయటికి పెట్టి బయటి ప్రపంచం చూచుచుండెను. అంతలో తల్లివచ్చి ఆ పిల్లని కొప్పడి "ఇంకెప్పుడు బయటికి చూడకూడదు. పొరపాటున క్రిందపడవచ్చు, లేక మన శత్రువులు వచ్చి ఎత్తుకొని వెళ్ళగలరు, మీరు పెద్ద అయిన తరవాత నాలాగే బయటికి వెళ్లవచ్చు" అని ముద్దుగా మందలించినది. మరొక నాటి ఉదయం కాకి మేతకు వెళ్ళినది. అమ్మమాట లెక్కచేయకుండా ఆ పిల్ల మరల గూటి అంచువరకు వచ్చి బయటి వింతలను చూచుచున్నది. ఆ సమయాన పట్టుతప్పి కాలు జారి నదిలోపడి కొట్టుకొని పోయినది. ప్రవాహంలో మునిగి చనిపోయినది.



# బ్రహ్మీ ముహూర్తంలో లేస్తే ఏంటట?



ఉదయాన్నే నిద్రలేవాలని మన పెద్దవాళ్లు తెగ పోరేవారు. అలా చెప్పీ చెప్పీ చాలా తరాలు వెళ్లిపోయాయి. తరం మారుతున్న కొద్దీ జీవనశైలి మారిపోతోంది. నిద్రలేచే సమయాలూ, పనిచేసే వేళలూ మారిపోతున్నాయి. కొన్నాళ్ల తరువాత పని చేయడానికీ, నిద్ర పోవడానికీ రాత్రీపగలుతో సంబంధమే లేకపోవచ్చు. కానీ ఇప్పటికీ "బ్రాహ్మీముహూర్తం" అన్న మాట అక్కడక్కడా వినిపిస్తూనే ఉంటుంది. ఇంతకీ ఆ బ్రాహ్మీముహూర్తం అంటే ఖచ్చితంగా ఏ సమయంలో వస్తుంది. ఆ సమయంలో నిద్రలేవడం వల్ల ప్రయోజనం ఏంటీ ?!

సూర్యోదయానికి 96 నిమిషాల ముందున్న కాలాన్ని బ్రాహ్మీముహూర్తం అంటారు. అయితే రుతువుని బట్టి సూర్యోదయ వేళలు మారిపోతూ ఉంటాయి. కాబట్టి ఉదయం 4.00 – 4.30 నిమిషములకు బ్రాహ్మీ ముహూర్తంగా అనుకోవచ్చు. బ్రాహ్మీ అంటే సరస్వతి అని అర్థం. మన పెద్దలు చాలా ఆలోచించే ఆ పేరు పెట్టారేమో అనిపిస్తుంది. ఈ సమయంలో నిద్రలేవడం వల్ల ఉపయోగం ఏంటి అని అడిగే ప్రశ్నలకు చాలా జవాబులు వినిపిస్తాయి.




ఆ సమయంలో ప్రకృతి మొత్తం ప్రశాంతంగా, నిద్రలోని ఆఖరి జామును గడుపుతూ ఉంటుంది. సూర్యుని వేడి భూమిని కాస్త తాకుతూ ఉంటుంది. కానీ వెలుతురు ఇంకా మనల్ని చేరుకోదు. అంటే రాత్రివేళ చల్లధనాన్నీ, పగటివేళ చురుకుదనాన్నీ ఏకైక కాలంలో కలిగిఉండే సమయం ఇదన్నమాట! అందుకే ఈ సమయంలో మనుషులు సత్వగుణం ప్రధానంగా ఉంటారట. లేలేత కిరణాలు శరీరాన్ని తాకడం చాలా మంచిదని వైద్యులు కూడా చెబుతున్నారు కాబట్టి ఉదయాన్నే లేచి కాలకృత్యాలు తీర్చుకుని సూర్యనమస్కారాలు చేయడమో, వ్యాహ్యానికి వెళ్లడమో చేస్తే ఆరోగ్యానికి మంచిది.

మనలో జీవగడియారం అనేది ఒకటి ఉంటుంది. అది మనం ఏర్పరుచుకున్న అలవాట్లను బట్టీ, ప్రకృతిని బట్టీ నడుచుకుంటూ ఉంటుంది. నిద్రపోవడం, లేవడం, కాలకృత్యాలు తీర్చుకోవడం... ఇవన్నీ సమయానికి అనుకూలంగా చేస్తేనే ఆరోగ్యంగా ఉంటాం. సాక్షాత్తూ ఆయుర్వేదమే తన ఆరోగ్యాన్నీ, ఆయుష్షునూ కాపాడుకోవాలని అనుకునేవాడు బ్రాహ్మీముహూర్తంలో లేవాలి అని చెబుతుంది పైగా ఆయుర్వేదం ప్రకారం ఈ సమయం 'వాత' ప్రధానంగా ఉంటుంది. శరీరంలో కదలికలనీ, ఆలోచనలనీ, రక్తప్రసరణనీ ప్రభావితం చేసేది ఈ 'వాత' లక్షణం. ఈ లక్షణం మన శరీరంలో ప్రముఖంగా ఉన్నప్పుడు మనం ఎలాంటి పనినైనా చురుగ్గా చేయగలం. ప్రశాంతంగా ఉండగలం. మంచి ఆలోచనలు చేయగలం, చదివినదానిని ఆకళించు చేసుకుని దీర్ఘకాలం జ్ఞప్తికి ఉంచుకోగలం.

ధ్యానం చేయాలనుకునేవారికి కూడా ఈ సమయం చాలా అనుకూలమని యోగశాస్త్రం చెబుతోంది. మన శరీరంలో ఇడ, పింగళ, సుషున్న నాడులు ఉంటాయని యోగుల నమ్మకం, బ్రాహ్మీ ముహూర్తంలో సుషున్న నాడి చాలా ఉత్తేజితంగా ఉండి... ధ్యానం చాలా సులువుగానూ, ప్రభావవంతంగానూ సాగే అవకాశం ఉంటుందట. ఉదయాన్నే మన శరీరంలోనూ, చుట్టూ ఉన్న ప్రకృతిలోనూ ఉండే ప్రశాంతత వల్ల యోగా, ధ్యానం, చదువు... చాలా తేలికగా ప్రభావవంతంగా సాగుతాయి. రోజువారీ చెయాల్సిన విధులకు (ఉద్యోగం, కాలేజీ, వంటావార్పూ..) ముందు కాస్త సమయం చేజిక్కుతుంది. అలా కాకుండా ఆలస్యంగా లేచి ఒక్కసారిగా మన పనులలో చేరేందుకు పరిగెత్తడం వల్ల... మన మనసు, శరీరం విపరీతమైన ఒత్తిడికి లోనవుతాయి.



గుండెజబ్బులు ఉన్న వారికి తెల్లవారుజామునే గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, పైగా అలా వచ్చే గుండెపోటు చాలా తీవ్రంగా ఉంటుందనీ వైద్య గుణాంకాలన్నీ సూచిస్తున్నాయి. గుండెల్లో రక్తనాళాలలను గడ్డకట్టించే 'థ్రోంబస్' అనే సమస్య ఉదయం వేళల్లోనే ఎక్కువగా ఉంటుందట. ఇలా ఎందుకు జరుగుతుందనే దానికి ఖచ్చితమైన కారణాలు ఏవీ చెప్పలేకపోతున్నారు వైద్యులు. పైగా ఇదే సమయంలో మనం హడావుడిగా లేచి విధుల్లోకి చేరాలనే టెన్షన్‌లో మనలోని రక్తపోటు మరింత ఎక్కువై అది గుండెపోటుకి దారితీసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే బ్రాహ్మీ ముహూర్తంలోనే నిద్రలేచి, వీలైతే కాసేపు ధ్యానం చేసుకుని.. స్థిమితంగా రోజువారీ పనులకి సిద్ధపడితే మన రక్తపోటు కూడా సాధారణంగా ఉండే అవకాశం ఉంటుంది. ఇన్ని చదివిన తరువాత కూడ బ్రాహ్మీముహూర్తంలో లేవడాన్ని ఛాదస్తం అని ఎలా అనుకోగలం చెప్పండి !!..

# ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ

# జీవనప్రస్థానం

**(జననం 27.09.1915, నిర్యాణం 21.09.2012)**

**మొదటి భాగంలో జననం నుండి ఉన్నత విద్యాభ్యాసము వరకు వివరించితిమి**

## సహకార సంఘం క్షేత్రములో

కార్మికులు మరియు కూలీల పట్ల అతనికి ఎంతో సానుభూతి యుండేది. వీరిని ఐక్యపరిచి వీరి గురించి ఏదైన మంచి కార్యము చేయవలయునని ప్రయత్నములో యుండెవాడు. అతడు ముందుకు వచ్చి భాధ్యత తీసుకొని 1951 సంవత్సరములో ఫెడరేశన్ ఆఫ్ లేబర్ కో ఆఫ్‌రేటివ్ లిమిటెడ్ అను సంస్థను స్థాపించెను. ఇలాంటి సంస్థ భారత దేశములో ఇదే మొదటి సంస్థ 1954వ సంవత్సరములో లేబర్ కో ఆఫ్ రేటివ్ సంస్థా ద్వార అధివేశన్ హైద్రాబాదులో ఏర్పాటు చేసెను. ఇట్టి అధివేశన్ అతని నేతృత్వములో దిగ్విజయముగా జరిగెను. అతడు ప్రవేశ పెట్టిన ప్రకారముగా అతని ఫెడరేశన్ ఆఫ్ ఇండస్ట్రీయల్ కో ఆఫ్‌రేటివ్ లిమిటెడ్ అను సంస్థను 1955లో స్థాపించ బడినది దానికి డైరక్టర్‌గా అతనినే నియమించడం జరిగినది. అదే విదముగా 1956లో ఇట్టి సంస్థకు జనరల్ సెక్రటరీగా మొదటి వ్యక్తిగా గౌరవింప బడెను. 1956 నుండి 1958 వరకు ఈ రెండు సంవత్సరముల కాలావధిలో అనేక కార్యక్రమములు చేపట్టి మంచి మార్పులు తెచ్చిరి.

నియోజన మండలి రాజ్య సలహా మండలి సభ్యులుగా 1957లో ఇతని ఎంపిక జరిగెను. అదే విధముగా 1959లో ఆల్ ఇండియా టెక్స్ టైల్ అడ్వాయిజరి బోర్డు యొక్క సభ్యునిగా ఎన్నికైనారు. కో. ఆప్‌రేటివ్ సహకార సంస్థలలో సోషిల్ కూలీల కార్మికులకు ఎంతో సేవలందించిరి.



## సమాజ కార్యం

హైద్రాబాద్‌లో కాయదా (చట్టం) యొక్క శిక్షణ పొందెటప్పుడు శ్రీ గుంటుక నర్సయ్య పంతులుగారి సామాజిక కార్యం పట్ల ప్రేరణ కలిగెను సమాజం కార్యము పట్ల అతని మనసులో ఒక జ్యోతి వెలిగెను. హైద్రాబాదు జిల్లాలో సైకిల్ మీద ఊరు ఊరు తిరిగి పద్మశాలి యువకులను సంఘటిత పరచెను నిజాం అరాచక (జుల్మ్) రాజ్యపరి పాలన విరుద్దంగా అందోళన చేయుటకు వారిని ప్రోత్సహించెను.

గుంటుక నర్సయ్య పంతులు గార్కి యువకుడైన లక్ష్మణ్ గారి ఉద్దేశ్యం, పట్టుదల, దీక్ష, సంఘటిత శక్తి, క్షమతా, పని చేసే పద్ధతి గమనించి ఇతడు భవిష్యత్తులో సమాజమునకు ఎంతో ఉపయోగ పడగలడని బావించెను. అందుగురించి అతనిని సమాజ కార్యక్రమములోనికి లాగెను. 16 నుండి 18 మే 1941 యా కాలావధిలో సోలాపూర్ (మహారాష్ట్ర)లో అఖిల భారత పద్మశాలి మహాసభ అధివేశన్ ఏర్పాటు చేయనైనది. ఇట్టి సంధర్భమములో అఖిల భారత పద్మశాలి యువక సంఘటన యొక్క అధివేశన్ కూడ జరిగినది. ఈ రెండు అధివేశన్‌లలో అతడు సక్రమముగా పాల్గొనెను.

ఇట్టి సమయములలో అఖిల భారత పద్మశాలి యువక సంఘంలో కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోబడెను తర్వాత పద్మశాలి సమాజముల యొక్క సభలు, సమ్మేళనములు మరియు అధివేశములకు హాజరై సరైన సహకారము చెసేవారు.

4 నుండి 6 మే 1945 రోజు కరీమ్‌నగర్ జిల్లా సిరిసిల్లాలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి స్టేట్ లేవల్ పద్మశాలి సమాజముయొక్క అధివేశన్‌లో అతనిని నీజాం రాజ్య పద్మశాలి మహాసభ అధ్యక్ష పదవికి ఎన్నుకోబడిరి. తన అధ్యక్ష భాషణలో పద్మశాలి సమాజం యొక్క సామాజిక మరియు సాంస్కృతిక ఆర్థిక మరియు విద్యా అభివృద్ధి కొరకు మూడు సూత్రముల పథకము ప్రవేశ పెట్టిరి. 26 మరియు 27 ఎప్రిల్ 1946 రోజు వరంగల్‌లో అతని నేతృత్వములో జరిగిన నిజాం రాజ్య పద్మశాలి మహాసభ అధివేశన్‌లో అతని మూడు సూత్రముల అభివృద్ధి కార్యక్రమ మునకు ఆమోదము పొందిరి.

అఖిల భారత పద్మశాలి మహాసభ అధివేశన్ మహారాష్ట్ర ములో చంద్రపూర్ జిల్లాలో సిందేవాహి అను చిన్న గ్రామములో ఏర్పాటు చేయు భాధ్యత అతడు స్వయముగా తీసుకొనెను. ముంబ యి, పూనా, సోలాపూర్, నాగపూర్ ఇట్టి పట్టణములలో గాకుండ ఇతర ప్రాంతముల గ్రామాలను కూడ సందర్శించారు. సభ ఏర్పా టు చేసి మరియు ఎక్కువ సంఖ్యలో సమాజ భాంధవులు హాజరైన ందుకు ప్రచారము కూడ చేసినారు. సిందేవాహి గ్రామములో సుమారు ఒక నెల రోజులు స్థిరముగా యుండి అధివేశన్ యొక్క సంపూర్ణ రూపురేఖల పట్ల విశేష శ్రద్ధ చూపించారు. 21 నుండి 24 ఏప్రిల్ 1948 యా కాలావధిలో ఇట్టి అధివేశన్ బ్రహ్మాండముగా జరిగినది. ఇట్టి అదివేశన్‌తో పాటు అఖిల భారత పద్మశాలి యువక సంఘం అధివేశన్‌కూడ జరిగినది అదే విధముగా అఖిల భారత స్థాయిలో మొదటి సారి మహిళా అధివేశన్ కూడ ఇక్కడ జరిగినది. అతని శ్రమ ప్రయత్నము వలన అధివేశన్ అనేక ప్రాంతముల నుండి ఇతర రాజ్యాల నుండి పద్మశాలి బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొనిరి. ఇట్టి అధివేశన్ నుండియే అఖిల భారత పద్మశాలి మహాసభకు సూమూహర్తం స్వరూపం ప్రారంభమైనది దాని సంఘటన కౌసల్యం అన్ని ప్రాంతములలో ప్రశంస మరియు జ్ఞాపకాలు జరుగు చుండేవి. అప్పటి నుండి అఖిల భారత పద్మశాలి మహాసభ అధివేశన్ దాని ప్రభావం మహాత్యం పెరిగినది.

అఖిల భారత పద్మశాలి సంఘము యొక్క అధివేశన్ అనగా శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ పర్యవేక్షణ అని అర్థమయ్యేది. అతని కుశలత మరియు సరియైన మార్గ దర్శనం లేకుండ అఖిల భారత స్థాయి అధివేశన్ (యశస్వి) జయప్రధమముగా జరిగేది కాదు. 1987 నుండి అఖిల భారత పద్మశాలి సంఘం యొక్క మార్గ దర్శకుడిగా నేతృత్వం వహించాడు. వారు 1940 నుండి పద్మశాలి సమాజం యొక్క గ్రామీణ ప్రాంతము నుండి రాష్ట్రస్థాయి వరకు నేతృత్వము వహించినాడు. పద్మశాలి సమాజమునకు కుల పురుషుడుగా మరియు యుగ పురుషుడుగా ఖ్యాతిగాంచెను.

## పద్మశాలి భవనం

1943 సంవత్సరములో నిజాం పరిపాలనలో పద్మశాలి యువక సంఘం వారి తులజా భవనం హైద్రాబాద్‌వారు ఏర్పాటు చేసిన అధివేశన్‌లో అతడు పద్మశాలి సమాజములో యున్న భీద విద్యార్థులకు, ఆర్థిక స్థోమత లేక చదువులో అభిరుచి యున్న విద్యార్థులకు పద్మశాలి వసతి గృహంనిర్మించడానికి ప్రస్తావన పెట్టాడు అతని ప్రస్తావనకు అనుమతి దొరుకలేదు. 1943లో కాచిగూడ, 1944లో మోర్తాడు మరియు 1945 సంవత్సరములో సిరిసిల్లా మరియు వరంగల్‌లో ఏర్పాటు చేసిన ప్రతి అధివేశన్‌లో తన వసతి గృహ నిర్మాణం ప్రస్తావన ప్రత్యేకంగా ప్రవేశ పెట్టాడు దానిపట్ల ఎంతో పట్టుదలగా యుండెవాడు. దీనివెనుక అతనికి నిజమైన ధ్రుకృదం యుండేది కావున ఈ ప్రకల్పము చేయుటకు రూపు రేఖలకు మూహూర్తం ప్రారంభించి అతడు హైద్రాబాదులో నారాయణగూడ రాజమొహల్లా ప్రాంతములో 10,800 చదరపు అడుగుల స్థలములో ఒక భవనము రూ॥ 25,800.00లకు తీసుకోవడానికి నిర్ణయించుకున్నాడు. శ్రీ గుంటుక నర్సయ్య పంతులు, శ్రీ వడ్డెపల్లి విఠోభ మరియు ఇతర సమాజ కులభాంధవుల ఆర్థిక సహకారముతో తేది 3 జూన్ 1947 రోజున ఇట్టి భవనం ఖరీదు చేసినారు. ఇట్టి భవనములో 1949 సంవత్సరము నుండి పద్మశాలి విద్యార్థుల కొరకు వసతి గృహం ప్రారంభించనైనది. 1951 నుండి 1953 వరకు ఈ రెండు సంవత్సరముల కాలావధిలో ప్రతి మగ్గమునకు ఒక రూపాయి చొప్పున అందరినేత కార్మికుల నుండి రూ॥ 80,000 వేల రూ॥లు విరాళం (చందా) వసతి గృహం గురించి జమ చేశారు.



25 అక్టోబర్ 1960 రోజు అతడు వివర్స్ వెల్ఫేర్ ట్రస్టీ స్థాపన చేశాడు. ట్రస్టీ అధ్యక్షునిగా అతనిని ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షునిగా శ్రీ గుంటుక నర్సయ్య పంతులు మరియు ప్రధాన కార్యదర్శిగా అడ్వకేటు శ్రీ బి. శ్రీరాములు గారిని ఎన్నుకోబడిరి.

పద్మశాలి వసతి గృహము స్థిరాస్తిని ట్రస్టు పేరుమీద రిజిష్టర్ చేయనైనది ఇట్టి వసతి గృహమునకు ప్రక్కన (అంటుకొని) యున్న స్థలము 2100 చదరపు అడుగులను అతడు ఖరీదు చేసెను మరియు నూతన బిల్డింగ్ నిర్మాణ పనులు ప్రారంబిచెను. ప్రస్థుతం హైద్రాబాద్ నారాయణ గూడ రాజమోహల్లాలో యున్న పద్మశాలి భవనం బ్రహ్మాండముగా వాస్తు పద్దతిలో వివర్స్ వెల్ఫేయర్ ట్రస్టీగా పేరొందు చున్నది.

## వ్యవసాయ క్షేత్రములో

1945 సంవత్సరములో హైద్రాబాద్లో వ్యాపించిన రాజ్యాంగ కాంగ్రెస్ పార్టీ అధివేశన్లో ప్రేరణ కలిగి వ్యవసాయ అందోళన ప్రారంభించాడు. 1947 మే నెలలో అదిలాబాద్ జిల్లా మంచిర్యాల గ్రామములో వ్యవసాయ దారుల అధివేషన్ ఏర్పాటు చేసెను. ఇట్టి అధివేశన్కు శ్రీ జయప్రకాశ్ నారాయణ, శ్రీ సుభాష్ చంద్రబోస్, శ్రీ ఆంధ్ర కేసరి, శ్రీ టి. ప్రకాశం పంతులు, శ్రీ కలంధిర్ హుసేన్, శ్రీ ఆదిమ్ ఆదిల్, మొదలగు జాతీయ నేతలను ఆహ్వానించెను.

## జాతీయ కాంగ్రెస్లో ప్రవేశం

బాపుజీ గారు గ్రేడ్ వకీల్ (అడ్వకేట్) పరీక్షలో ఉత్తీర్ణుడైన తర్వాత 1945లో హైద్రాబాద్ స్టేట్ కాంగ్రెస్ పార్టీలో ప్రవేశించెను. తర్వాత సంఘటనలో పరిమనెంట్ సభ్యుడయ్యెను. రాజకీయము లో మంచి పేరొంది 1945లో హైద్రాబాద్లో జరిగిన కాంగ్రెస్ అధివేశన్లో మంచి ప్రతినిధిగా పాత్రపోషించెను.



ఇట్టి అధివేశన్కు జాతీయ నాయకులు అనేక మంది పాల్గొనిరి వారితో మంచి సంభంధం కలిగెను. కాంగ్రెస్ ముఖ్య నాయకుడు వి.బి. రాజుతో మిత్రత్వం కలిగి యుండెను. హైద్రాబాద్ కాంగ్రెస్లో మనస్పర్థలు పరిష్కరించుటకు అగ్రగామిగా ప్రయత్నములు చేసెను. 1949 – 50 లో ఆంధ్రప్రదేశ్ విభాగ కాంగ్రెస్ కమీటి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడిరి. 1952 – 53లో సుల్తన్ బజార్ వార్డ్ కమీటీ అధ్యక్షునిగా కూడ యుండెను. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ కమీటీలో అనేక సంవత్సరములు సభ్యుడుగా యుండెను. 22 మార్చి 1964 రోజు అఖిల బారత కాంగ్రెస్ కమీటి సభ్యునిగా ఎన్నుకోబడెను. తెలంగాణ ఉద్యమం తర్వాత జాతీయ కాంగ్రెసు పార్టిని విడచిరి.

## స్వాతంత్ర్యం గురించి అందోళన

మహాత్మగాంధీ ఉద్యమం వలన బ్రిటీస్ సర్కార్ భారత్ విడచి పోగలరని భారతదేశం 15 ఆగస్టు 1947 రోజు స్వతంత్రదేశం కాగలదని స్పష్టమయిన తర్వాత కూడ నిజాం సర్కార్ మాత్రం అధికారం విడచి పెట్టడానికి తయారు లేకుండెను... కావున శ్రీ సుభాష్ చంద్రబోస్ లాంటి వారి మార్గ దర్శనం మరియు వారి ప్రేరణతో రాజ్య కాంగ్రెస్ ఆదేశానికి ఎదిరి చూడకుండానే నిజాం సర్కార్ విరుద్ధంగా తీవ్ర ఆందోళన చేయడానికి నిర్ణయించు కొనెను. హైద్రాబాద్ సికింద్రాబాద్ పట్టణములో గాకుండ జిల్లాలో ఇతర ప్రాంతములో ప్రాంతీయ (స్థానిక) సంరక్షణ కమీటి స్థాపన చేసి తద్వార ఉగ్రరూప అందోళన చేసి భయము నిర్మాణం చేయుటకు అతడు శస్త్ర, చేతి బాంబులు మరియు ఇతర స్ఫోటక పదార్థములు రహస్యముగా అందజెయుట ప్రారంభించెను. రాజ్యములో భయబ్రాంతులు విజృంభించెను. పోలీసు బృందము ఏ విధముగానైన అతనని అరెస్టు చేయవలెనని నిర్ణయించుకొనెను. అతని నివాస స్థానం రామ్కోడెను చుట్టుముట్టిరి ఇట్టి విషయము అతని వంట మనిషి ద్వారా తెలుసుకొని ఇంటి నుండి తప్పించుకోవడానికి ప్రయత్నం చేసెను. వంట మనిషి పోలీసులతో సాహెబ్ ఇంటిలో లేదని చెప్పి కొంత కాలయాపన చేసెను. ఆ కొద్ది సమయములో పెద్ద ఉపాయముతో మారు రూపముతో పోలీసుల కండ్లు కప్పి ఇంటి నుండి బయటకు పడెను. ఉద్దవ్రావ్ చవాన్, అఫ్జల్పూర్కర్, గోవిందు లాల్ వ్యాస్ మరియు డాక్టరు గోవర్ధన్ శర్మ మొదలగు వారి సహాయముతో హైద్రాబాద్ నుండి బయట పడుటకు దోహద పడెను. ముంబయి, అహమ్మదాబాద్, పూనె, సోలాపూర్

మొదలగు ప్రాంతములలో సమాజ బాంధవుల సహకారముతో అండర్ గ్రౌండ్‌లో యుండెను. అండర్ గ్రౌండ్‌లోనేయుంటు నిజాం సర్కార్ అందోళనలో కిలక భాధ్యలతో మార్గ దర్శనం చేయుచుండెను. దాని గురించి నిజాం సర్కార్ తన ఇల్లు మరియు సంపద జప్తు చేస్తున్నట్లుగా ప్రకటించెను. పహాడి అను పేరుతో గుప్త సమాచారం పంపించి పత్రవ్యవహారం చేయుచుండెను.

నిజాం పాలన విరుద్ధంగా తీవ్ర అందోళన చేయుటకు తమ సహకారులతో రహస్యముగా సమాచారము పంపించడానికి మరియు మార్గదర్శనము చేయడానికి వాయిస్ ఆఫ్ ఫ్రీడమ్ మ్యూవ్‌మెంట్ అను స్వతంత్ర రేడియో కేంద్రం నిజాం రాజ్యం సరిహద్దులో ఆనుకొని యుండేటట్లుగా ప్రయత్నం చేసెను. సెంట్రల్ ప్రివిహిన్‌సెస్ మరియు మద్రాసు సర్కారు సహాయం లేకుండ సాధ్యం కాలేదు కావున మైసూర్ సంస్థానం సహకార ముతో అతడు స్వతంత్ర రేడియో కేంద్రం ప్రారంభించెను. అతని సహకారులతో నిజాం రాజుపై బాంబులు విసరి హత్యాప్రయత్నము లు చేసిరి. వారిని పట్టుకోవడానికి పోలీసులు 13 అరెస్టు వారెంట్‌లు జారీ చేసిరి, అండర్ గ్రౌండ్‌లో యుంటూనే సింధేవాహి లో అ.భా. ప. మహాసభా అధివేశన్‌కు సహకారము చేసెను.

పండిత్ జవహార్‌లాల్ నెహ్రూ మరియు సర్దార్ వల్లభ్‌భా యి పటేల్ గారు చేసిన మిలిటరీ కార్యరూపము వలన 18 సెప్టెంబ ర్ 1948 రోజు నిజాం పాలన సమాప్తి ఆయెను. ఆయన పై యున్న అన్ని అరెస్టు వారెంట్‌లు వెనుకకు తీసుకున్న తర్వాత 27 నవంబర్ 1948 రోజున తన కర్మభూమి హైద్రాబాద్‌కు చేరుకొనెను.

– మిగాతా 3వ భాగములో

## పరమార్థం

అందలం ఎక్కాలని ఆరాటపడవోయి
అందరిని విడిచి సాపాటు పాడకోయి
కన్న తండ్రి కరువైనాడు
కనీసం తల్లి పై కరుణ కాంచలేవా....
అక్కా చెల్లెల అనురాగం నీవుచూడు
కొడుకు కూతుళ్ల మమకారం నీకు తోడు...
అందరి సుఖం కోరుకో
అందరి రుణం తీర్చుకో
అంత కంటే ఏముంది
ఈ జీవితానికి పరమార్థం.....
(చిత్తశుద్ధి లేని శివపూజ లేల)

## కుటుంబ జీవనం

1938వ సంవత్సరములో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణుడైన తర్వాత ఉద్యోగం చేసుకుంటు వివాహం చేసుకొని సుఖ జీవనం గడుప వలయునని అతని తండ్రి ఉద్దేశ్యము యుండెను కాని ముందు దృష్టితో అతడు వకీలు పరీక్షలో ఉత్తీర్ణత పొంది మంచిగా ప్రాక్టీసు చేస్తు స్థిరపడిన తర్వాత వివాహము చేసుకుంటానని తండ్రికి నచ్చ చెప్పెను. స్వాతంత్ర పోరాటములో క్రీయాశీలముగా పాల్గొని అందులోనే మునిగి పోవాలని అతనికి లేకుండెను అయినను ఒక్కొక్కటి అతనిమీద బాధ్యత పెరిగెను. 1947వ సంవత్సరములో నెల్లూరు అమ్మాయితో వివాహం కుదిరెను. లగ్న పత్రికలు కూడ కొన్ని పంచడము జరిగినది కాని కొన్ని అనివార్య కారణములచే వివాహం కాలేక పోయినది. స్వతంత్ర పోరాటము గురించి సర్వస్వము వదులుకోవడానికి సిద్దముగా యుండెను. తర్వాత వివాహము గురించి అనేక సంభంధాలు వదులు కొనెను. భవిష్యత్తులో నాకు మంచి జరిగాలి మంచి కార్యక్రమములు జరుగాలి అట్టి కార్యక్రములో పాల్గొని అర్థం చేసుకొనే అర్ధాంగి దొరుకాలి అని భగవంతుని ఉద్దేశ్యము కావచ్చు.

మద్రాసులో పదవి విరమణ పొందిన రైల్వే అధికారి రాయసాహెబ్, జి. బాలకృష్ణన్ గారి సుకన్య డాక్టర్ శకుంతలాదేవి యం.బి.బి. యస్ గారితో వివాహము చేసుకొన వలయునని 1946వ సంవత్సరములో అతని ముందు ప్రస్తావన పెట్టడం జరిగినది. కాని అతడు పెద్దగా ఆలోచన చేయలేదు. మద్రాసు మెడికల్ కాలేజ్‌లో ఫిజియోలాబీలో అసిస్టెంట్ ప్రోపెసర్‌గా పని చేయుచుండెను. కావున వివాహం చేసుకుంటే ఈ అమ్మాయితోనే వివాహము చేసుకుంటానని నిశ్చయించుకున్నాడు. ఆమె మాత్రం కాబోయే భర్తపై యున్న అరెస్టు వారెంట్ ఆస్తిపాస్తుల జప్తుకేసులు బాంబు కేసులు అండర్ గ్రౌండ్ విషయాలు మొదలగునవి తెలిసిన తర్వాత సుమారు 2 సంవత్సరములు వేచి 1948వ సంవత్సరములో సిందేవాహిలో అ.భా. ప. సంఘం అధివేషన్ సందర్భములో మరల ఒకసారి వివాహం ప్రస్తావన ముందు పెట్టిరి. తండ్రిగారి ఉద్దేశ్యము పూర్తి చేయుటకు గాను కొన్ని షరుతులు ఒప్పుకుంటే వివాహం చేసుకుంటానని ఒప్పుకొనేను. డాక్టర్ శకుంతలాదేవి తన కాబోయే భర్త షరతులన్ని స్వకృషినే ఒప్పుకొని స్వాతంత్ర పోరాటము అనే అగ్ని కుండములో అప్రత్యక్షముగా యుండి అర్ధాంగిగా యుండగలనని ఒప్పుకొనెను. నేను ఊహించు కున్న రీతిలో నాకు సహచరణి దొరికనదని ఇది విధివ్రాత అనుకోవాలి అనుకున్నాడు.

ఇద్దరి విచారం ఆలోచనలు ఒక్కటే 27 మే 1948 రోజు లగ్నం నిర్ణయం (ఎంగెజ్‌మెంట్) జరిగినది.

మరియు తేది 27 జూన్ 1948 రోజున మద్రాసులో వివాహం జరిగినది డాక్టర్ శకుంతలాదేవి భారతీయ నాగరిక ఒక ఆదర్శ స్త్రీ ఆమె పెద్దల గౌరవించి వారి ఆదర్శలను మార్గదర్శాలను పాటించి భర్త కార్యక్రమములో ఏలాంటి ఆటంకములు చెప్పకుండ వారిని భాద పడకుండ వారికి చేదోడు వాదోడుగా యుండేది.

లక్ష్మణ్ గారు కూడ తన ధర్మపత్నిని ఎంతో ప్రేమగా చూచుకొనేవాడు. కొండా లక్ష్మణ్ బాపూజి గారి సంసార జీవితములో ఇద్దరు కొడుకులు ఒక కుమార్తె కలిగిరి. 15 డిశంబర్ 1950 రోజు సురేశ్, 11 డిశంబరు 1951 రోజు ఉమేశ్ మరియు 4 మే 1954 రోజు కుమార్తె పవిత్రవాణి అను సంతానం వీరు తల్లిదండ్రుల క్రమ శిక్షణ సంస్కారములతో పెరిగిరి. సైనిక్ పాఠశాలలో విద్యనభ్యసించిరి కాని కుమారుల సుఖసంతోషాలు లక్ష్మణ్ గారి అదృష్టములో లేదు ఇద్దరు కుమారులు యువకులుగా యున్నపుడే తల్లిదండ్రులను వదలి భగవంతునిలో లీనమయినారు తల్లిదండ్రులకు ఎనలేని దుఖా భారములో ముంచి పోయారు.

భారత్ చైన యుద్ద సమయములో అప్పటి ప్రధాని పండిత్ జవహార్ లాల్ నెహ్రూగారు అక్టోబర్ 1962లో ఆదేశాను మేరకు దేశాభిమానము కలిగి రక్తదానం చేసిరి. కుమార్తె బంగారు గాజులు రాష్ట్రీయ సంరక్షణ నిధిలో దానం చేసిరి డాక్టర్ శకుంతలాదేవి గారు మహిళా ఆరోగ్య అధికారి ఆంధ్రప్రదేశ్‌గారు యుద్ధములో పాల్గొను జవానులకు వైద్యకీయ సేవా చేయుటకు ఎమర్‌జెన్సి డిఫెన్స్ సర్వీసెస్‌లో కెప్టన్‌గా పదవి చేపట్టెను. మేజర్ పదవి వరకు ఆమె పదోన్నతి పొందెను. బంగ్లాదేస్ యుద్దములో కూడ ఆమె తన వైద్యసేవలను జవానులకు అందించెను.

7 మే 1965 సంవత్సరములో తన తండ్రి గారు తుది శ్యాసవిడచిరి. తన తండ్రి పడిన కష్టం శ్రమ త్యాగం ఎంతో అమోఘమైనదని ఆయన ఆశీర్వాదములు ఆఖరు వరకు తన మీద యున్నదని ఒక కొడుకుగా సపర్యలు మరియు సేవలు బాద్యతగా నిర్వర్తించిరి.

## రాజకీయ కార్యం

భారత దేశం 15 ఆగస్టు 1947 రోజు స్వతంత్రం అయ్యెను మరియు 26 జనవరి 1950 రోజు భారతీయ సంవీధాన్ దేశామంతటా ప్రారంభించిరి. 1952 జనవరిలో దేశములో మొదటిసారి సార్యత్రిక ఎన్నికలు జరుపబడెను. ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి విధానసభ ఎన్నికలకు పోటి చేసెను. ఈ నియోజిక వర్గములో రాజూర మానిక గడ్, ఆసిఫాబాద్ మరియు ఉట్నూర్ . ఈ మూడు తాలుకాలు యున్నవి. ఇవి ఆదివాసి ప్రాంతము కావున కాంగ్రెస్‌కు అంతా అనుకూలముగా లేకుండెను.

అయినను అతడు రాత్రి పగలు శ్రమించి కాంగ్రెస్ టిక్కట్ మీద ఎమ్.ఎల్.ఏ. గా గెలుపొందిరి. ఆదివాసులు వెనుకబడిన తరగతుల వారి గురించి సామాజిక, ఆర్థిక, శిక్షణ గురించి ప్రత్యేక దృష్టి సారించిరి. అనుసూచిత్ జాతి చేనేత, కార్మికుల గురించి విద్య శిక్షణ మరియు ఆర్థిక సదుపాయములు దొరుకుటకుగాను పద్మశాలి జాతితో సహా ఇతర 14 జాతుల చేనేతవృత్తి దారుల సమావేశము చేసి బి.సి, కేటాగిరిలో మూడవ లిస్టులో (సూచికలో) పొందు పరచుటకు ప్రత్యేక ప్రయత్నం చేసిరి. అదే విధముగా గౌడ, కుర్మ, భావసార, క్షత్రియ మరియు విశ్వకర్మ మొదలగు వెనుక బడిన విద్యార్థుల గురించి వసతి గృహములు స్థాపించుటకు ప్రయత్నం చేసిరి. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి వెనుక బడిన జాతుల కాంగ్రెస్ అధ్యక్షులుగా పనులు చేసిరి. కాకాసాహెబ్ కాలేకర్ గారి అధ్యక్షతన భారత ప్రభుత్వం నియమించిన ప్రథమ మాగాస్వర్గ (వెనుక బడిన తరగతులు) అయోగ స్వీకృత సభ్యులుగా డా॥ శకుంతలాదేవి 1953-54 సంవత్సరములో పని చేసిరి భాష మరియు ప్రాంత రచనలో భాధ్యత పురష్కర్తగా యుండిరి. ఆంధ్రప్రదేశ్ రాజ్యం నిర్మాణము తర్వాత 1950లో జరిగిన రెండవ సార్వత్రిక విధాన సభ ఎన్నికలలో చిన్న కొండూరు (జిల్లా నల్లగొండ) నియోజక వర్గము నుండి కాంగ్రెస్ టిక్కట్ నుండి ఎమ్.ఎల్.ఏ. గా విజయం సాధించిరి. ఒక మంచి శాసన సభ్యుడుగా విధాన సభలో ఖ్యాతి పొందిరి. 16 మార్చి 1957 రోజు ఆంధ్రప్రదేశ్ విధాన సభ ఉపసభాపతిగా ఎన్నుకోబడిరి. ఉప సభాపతిగా తమ భాధ్యతలను 10 జనవరి 1960 వరకు సమర్థవంతముగా నిర్వహించిరి ఇట్టి సమయములో నీలం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా యుండిరి. నీలం సంజీవరెడ్డి గారి స్థానములో ముఖ్యమంత్రిగా డి. సంజీవయ్యగారు ఎన్నుకోబడుటలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజి గారు ముఖ్య కారణ భూతుడు.



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ డి. సంజీవయ్య గారి మంత్రి మండలిలో కొండా లక్ష్మణ్ బాపూజి గారు 11 జనవరి 1960 రోజు లఘు ఉద్యోగ గృహ నిర్మాణ అబ్‌కారి, పన్నులు, శాఖ క్యాబినెట్ మంత్రిగా ఎన్నుకోబడిరి పద్మశాలి సమాజం చేనేత వృత్తి దారులలో భారత దేశములోనే మొట్టమొదటి క్యాబినెట్ మంత్రిగా పేరొందిరి. దేశములో అనేక పెద్ద పెద్ద ఇండస్ట్రీయల్ కేంద్రాలలో పర్యటించిరి సంభందిత అధికారులను అభ్యాస కేంద్రాలకు పంపించారు. తెలంగాణ ప్రాంతములో ప్రతి జిల్లాలో ఇండస్ట్రీయల్ ఎస్టేట్ స్థాపన గురించి భాధ్యతలు స్వీకరించిరి. రాజ్యాస్థరీయ లఘు ఉద్యోగ అధివేశన్ 1961 సంవత్సరములో ప్రారంభించిరి భ్రష్టాచారం ఎప్పుడు సహించలేదు లఘు ఉద్యోగ గృహ ఉద్యోగ, హైండ్లూమ్, అబ్‌కరీ పన్నులు మరియు దారుబంది మొదలగు తన శాఖలలో ఆర్థిక అవక తవుకలు, గైర్ వాపర్, గైర్ వ్యవహారం, లంచగొండి తనము మొదలగునని జరుగనీయలేదు. ఒక క్రొత్త ఇతిహాసం నిర్మించిరి. కర్తవ్య భద్దునిగా క్రమశిక్షణగా ప్రవర్తించిరి.

రాజ్య ఖాధి గ్రామోద్యోగ సంఘం అధ్యక్షునిగా అనేక సవరింపులు, చేర్పు మార్పులు చేసి శాసకీయ పద్దతిలో నడిపిరి. 2 అక్టోబర్ 1961 రోజు మహాత్మగాంధీ జయంతి శుభముహూర్తములో సుమారు 90 కిలో మీటర్లు పాదయాత్ర చేసిరి రామన్నపేట మరియు నల్లగొండ తాలూకలో వానలు, ఎండలు, వాగులు, వరదలు, వంపులు సమయా సంధర్భాలు లెక్క చేయకుండ సమయాను స్పూర్తితో గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని అర్థం చేసుకున్నారు.

1961 సంవత్సరములో రాష్ట్రీయ ఏకాత్మత ప్రారంభించిరి

1962 సంవత్సరములో కాంగ్రెస్ టిక్కట్ మీద చినకొండూరు నియోజక వర్గము నుండి ఎమ్.ఎల్.ఏ. గా పోటి చేసిరి కాని గెలువలేక పోయిరి. సహకార క్షేత్రములో అతడు చేసిన సేవలకు గుర్తింపుగా కార్యగౌరవముగా "సహకార రత్న" బిరుదుతో సువర్ణ పథకం ఇచ్చి 23 జూన్ 1964 రోజు సత్కారం




చేసిరి 1962 ఎన్నికలలో అవకతవకలు జరిగినవని ఎన్నికలు రద్దు చేసిరి తర్వాత జరిగిన మధ్యాంతర ఎన్నికలలో చిన కొండూరు నియోజక వర్గము నుండి 14 జూన్ 1965 రోజు ఎమ్.ఎల్.ఏ గా ప్రచండ మెజారిటితో గెలుపొందిరి. 1967 సంవత్సరములో ఎన్నికలలో మరల మంత్రిగా ఎన్నుకో బడిరి.

తెలంగాణ ప్రాంతములో స్వతంత్ర రాజ్యం (ప్రత్యేక తెలంగాణ) కొరకు ప్రజల మనోభావం గుర్తించి వారికి న్యాయం చేకూర్చుటకై 1969లో తన మంత్రి పదవికి రాజీనామా ఇచ్చి తీవ్ర అందోళన చేపట్టిరి. ఇట్టి అందోలన గురించి నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి గారు మధ్యస్థితి వహించి దాని మీద ఒక మార్గం సూచించిరి కాని దానికి సమాధానం పడలేదు. పార్టీ అధ్యక్షులతో విభేదాలు రావడం వలన చివరకు కాంగ్రెస్ పార్టికి కూడ రాజీనామా చేశారు. ప్రజలకు మేలు చేయుటలో న్యాయం చేకూర్చుటకు పదవులను కూడ తృణ ప్రాయముగా వదులు కున్న ప్రజల నాయకుడు, అందోళన చేయుటలో దురంధరుడు.

రాజకీయములో సామాజిక క్షేత్రములో ఎన్నో పదవులు గౌరవములు వెదుకుకుంటు అతని దగ్గరికి వచ్చేవి. తెల్లని నెహ్రూ షర్టు, మరియు ధోతితో సామాన్యుడుగా యుండే వాడు. అతడు బహు భాష ప్రావీణ్యుడు, తెలుగు మరాఠి ఉర్దూ, హిందీ, మరియు ఇంగ్లీషులో మంచి అనుభవం మరియు కన్నడ, మార్వాడి, గుజరాతి, సింధి, పంజాభి మరియు బంగాళి భాష అర్థం కాగలదు. ఎల్లప్పుడు అతడు గాంభీర్యముగా, మనోధైర్యముగా ఎదుటి వారి ముక్కుసూటిగా కొట్టినట్లుగా మాట్లాడెవాడు. అవమానం నిందా, ఆరోపణలు సహించే వాడు కాదు. ఎదుటి వానికి చాతి చూపించే వాడు కాని, వీపు చూపించేవాడు కాదు కాబట్టి తన జీవిత కాలములో అనేక అవకతవకలు ఎదుర్కొని న్యాయం కొరకు పోరాడిన ప్రజల నాయకుడుగా గుర్తింపు పొంది చివరకు ప్రత్యేక తెలంగాణ గురించి దేశరాజధాని ఢిల్లీలో కూడ సత్యాగ్రహ్ చేసినాడు.

ఇటువంటి రాష్ట్రీయ నాయకుడు, స్వాతంత్రసమర యోధుడు, క్రీడా కారుడు, వ్యక్తి మహత్వం గలవాడు బుద్ధికుశలత గల్గిన రాజకీయ దురంధరుడు పద్మశాలి సమాజం యొక్క మార్గ దర్శకులు, యుగపురుషులు నేటి యువతకు ద్వీపస్థంభములాంటి తేజస్వి ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజి గారు తేది 21 సెప్టెంబరు 2012 రోజు అతని తుది శ్వాస అనంతలోకములో లీనమైనది. అతని జన్మదినం సెప్టెంబరు 27 కావున ఈ సంవత్సరాంతం అతని శతజయంతి జరుపుకోవాలని పద్మశాలి కులభాంధవులందరికి మనవి చేయుచున్నాము.

(సేకరణ)

**- తిరందాసు సత్యనారాయణ**

# గుండెపోటుకు దూరంగా ఉండాలంటే ఏం చేయాలి?



ఇటీవలికాలంలో గుండెపోటు బారినపడే వారి సంఖ్య పెరిగిపోతుంది. అలాగే, మృతుల సంఖ్య కూడా ఎక్కువగానే నమోదవుతోంది. అయితే, గుండెపోటు బారినపడకుండా ఉండేందుకు ఏం చేయాలన్న అంశంపై వైద్య నిపుణులను అడిగితే...

ఆరోగ్యకరమైన జీవన విధానం, చక్కని ఆహార అలవాట్లు, నిత్యం శారీరకవ్యాయామం చేయడం, ప్రశాంతంగా ఉండటం వంటివి అలవాట్లను పాటించినట్టయితే గుండెజబ్బులు రాకుండా నిరోధించవచ్చని చెపుతున్నారు. అలాగే, బీపీ, షుగర్, కొలెస్ట్రోల్‌తో పాటు, టోటల్ బ్లడ్ పిక్చర్ కూడా తగిన మోతాదుల్లో ఉండేలా జాగ్రత్తపడాలి. ఎక్కువగా కూర్చొని పనిచేసేవారు. గంటకోసారి కుర్చీలోంచి లేచి తిరగాలి, భోజనం తర్వాత కాసేపు బయట తిరగాలి, ఆహారంలో వేపుళ్లు, నూనెలు తగ్గించుకోవాలి. రోజులో ఎక్కువ సార్లు పండ్లు, కూరగాయలు, పీచు పదార్థంతో కూడిన ఆహారాన్ని అధికంగా తీసుకోవాలి. బయటి భోజనాలు, హొటల్, చిరుతిళ్లు తగ్గిస్తేనే ఎంతో మంచిది. అధికంగా ఇంటి భోజనానికే ప్రాధాన్యమివ్వాలి.

ముఖ్యంగా తీసుకునే ఆహారంలో వీలైనంతగా ఉప్పు శాతాన్ని తగ్గించుకోవాలి. అలాగే కారపు వస్తువులు. పచ్చళ్లు ఎక్కువ తినకూడదు. నెయ్యి, వెన్న, పామాయిల్ వాడకం తగ్గించాలి. గుడ్డులో పచ్చసొన తీనకూడదు. చరుతిళ్లను పూర్తిగా దూరం చేయాలి. ముఖ్యంగా స్థూలకాయం రాకుండా జాగ్రత్త పడాలి. రోజు వ్యాయామం చెయ్యాలి. శరీరానికి రోజుకు గంట సేపైనా వ్యాయం కలిగించాలి. రన్నింగ్, ఈత వంటివి మంచి ప్రయోజనాలు కలిగిస్తాయి.

మానసిక ప్రశాంతత కోసం యోగా, ధ్యానం వంటీవి సాధన చేయాలి. చక్కెర వ్యాధి బారినపడుండా జాగ్రత్త పడాలి. సాధ్యమైనంత వరకూ మద్యం, ధూమపానాలకు స్మోకింగ్‌లకు దూరంగా ఉండాలి. ఆరోగ్య అలవాట్లతో పాటు, చెడు అలవాట్లకు దూరంగా ఉండేవారిలో ఎక్కువ మందికి గుండె జబ్బులే దరి చేరడం లేదని తేలింది. రోజుకు కనీసం ఆరు నుంచి 8 గంటలు నిద్రపోవాలి. ఇవన్నీ విధిగా పాటంచడంతో పాటు, ప్రశాంతమైన జీవనం గడపడం ద్వారా కూడా గుండె జబ్బుల్ని నివారించుకోవచ్చని వైద్యులు సలహా ఇస్తున్నారు.

---



## హైబీపీని రక్తంలోని కొవ్వును కరిగించాలంటే...

# మష్రూమ్ తీసుకోవల్సిందే!

హైబీపీతో పాటు రక్తంలోని కొవ్వు కరిగించాలంటే వారానికి రెండుసార్లు మష్రూమ్స్ తీసుకోవాలని న్యూట్రీషన్లు అంటున్నారు. మష్రూమ్స్ మన శరిర రక్తంలో కలిసిపోయిన కొవ్వును కరిగించి, రక్తాన్ని శుద్ధీకరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇతర కూరగాయల నుంచి పొందలేని పోషకాలు మష్రూమ్స్ నుంచి లభిస్తాయి.

మష్రూమ్స్‌లో “డి” విటమిన్స్ అధికంగా ఉంటుంది. అంతుచేత మష్రూమ్స్‌ను వారానికి రెండుసార్లైనా లేదా నాలుగు సార్లైనా తీసుకోవడం మంచిది. మష్రూమ్‌లోని లెంటిసైన్, ఎరిటడెనిన్ అనేవి రక్తంలో కలిసిపోయిన కొవ్వును కరిగేలా చేస్తాయి. అంతేగాకుండా కరిగిన కొవ్వును ఇతర భాగాలను తరలించి మన శరీరానికి ఎలాంటి హాని కలగకుండా చేస్తుంది

ఇంకా శరీరంలోని అనవసరమైన కొవ్వు శాతాన్ని బాగా తగ్గిస్తుంది. ఇంకా హై-బీపీ, గుండె జబ్బులకు కూడా చెక్ పెడుతుంది. వంద గ్రాముల మష్రూమ్స్‌లో పొటాషియం 447 మి.గ్రాములు, సోడియం 9 మి. గ్రాములు ఉన్నాయి. దీంతో మహిళలకు గర్భసంబంధిత రోగాలు, మోకాలి నొప్పులకు చెక్ పెట్టవచ్చు. అంతేకాదు.. రోజు మష్రూమ్స్ సూప్ తీసుకునే మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్‌ను నియంత్రించవచ్చునని ఇటీవల నిర్వహించిన పరిశోధనల్లో వెల్లడైంది.

# బెండకాయ కుర్మా


బెండకాయ కుర్మా

**కావలసినవి –**

బెండకాయలు – కేజీ, టమాట – 2, ఉల్లిపాయ – 1, పసుపు – 1/4 స్పూన్, కారం పొడి – స్పూన్, ఉప్పు – తగినంత, గరం మసాలా పొడి – 1/4 స్పూన్,
ధనియాల పొడి – స్పూన్, అల్లం, వెల్లుల్లి పేస్ట్ – స్పూన్, కొబ్బరి పొడి – 2 స్పూన్లు,
గసగసాలు – స్పూన్, పెరుగు – 1/4 కప్పు, కొత్తిమిర – 2 రెమ్మలు,
కరివేపాకు – 1 రెమ్మ, నూనె – 3 స్పూన్స్.

**తయారీ విధానం –**

బెండకాయలను కడిగి, గడ్డతో తుడిచి ఆంగుళం సైజులో ముక్కలు చేసుకోవాలి. టమాటాలు నాలుగు పక్షాలుగా కట్ చేసుకోవాలి. వెడల్పాటి ప్యాన్‌లో నూనె వేడి చేసి సన్నగా తరిగిన ఉల్లిపాయ వేసి మెత్తబడేవరకు వేయించాలి. అల్లం వెల్లుల్లి పేస్ట్, కరివేపాకు, పసుపు వేసి మరి కొద్దిసేపు వేయించి బెండకాయ ముక్కలు వేసి మెల్లిగా కలుపుతూ వేయించాలి. మూత పెట్టకూడదు. దీనివల్ల ముక్కలు విరిగిపోవచ్చు. బంకగా అవుతాయి. పొడిపొడిగా ఉండాలంటే మూత పెట్టకూండా వేయించాలి. టమాట ముక్కలు, కారం, తగినంత ఉప్పు వేసి కలిపి రెండు నిమిషాలు వేగనివ్వాలి. గసగసాలు వేయించి కొబ్బరితో కలిపి కొద్దిగా నీళ్లుపోసి మెత్తటి పేస్ట్‌లా రుబ్బుకోవాలి. ఇందులో పెరుగు కూడా వేసి కలపాలి. బెండకాయ ముక్కలు సగం ఉడికిన తర్వాత ధనియాల పొడి, కొబ్బరి గసగసాల పేస్ట్ ఇందులో వేసి ఆరకప్పు నీరు పోసి కలిపి నిదానంగా సుమారు ఐదునిమిషాలు ఉడకనివ్వాలి. కూర దగ్గరపడ్డాక గరం మసాలా సన్నగా తరిగిన కొత్తిమిర వేసి దింపేయాలి. ఘుమఘుమలాడే బెడకాయ కుర్మా తయారైపోయింది. చాలా తొందరగానే స్పైసీ వంటకం తయారవుతుంది అన్నంలోకి, రొట్టేలోకి చాలా బావుంటుంది.

# వంకాయ గ్రీన్ మసాలా కూర



**కావలసినవి –**

వంకాయలు – 200 గ్రాములు, ఉల్లిపాయ – 2, పచ్చిమిర్చి – 6, అల్లం వెల్లుల్లి ముద్ద – 1 టీ స్పూను, కొత్తిమీర – 1.2 కప్పు, కొబ్బరి పొడి – 3 టీ స్పూన్లు, పసుపు – 1/4 టీ స్పూను, గరం మసాలా పొడి – 1/4 టీ స్పూను, ధనియాల పొడి – 1 టీ స్పూను, నూనె – 3 టీ స్పూన్లు

**తయారీ విధానం –**

ఉల్లిపాయ ముక్కలు చేసుకుని కొత్తిమీర, పచ్చిమిర్చితో కలిపి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. వంకాయలను చిన్న ముక్కలుగా కట్ చేసుకుని ఉప్పు నీళ్లలో వేసి ఉంచాలి. ప్యాన్‌లో నూనె వేడి చేసి ఉల్లి, పచ్చిమిర్చి ముద్దను వేసి పచ్చి వాసన పోయేవరకు వేయించాలి. ఇందులో అల్లం, వెల్లుల్లి ముద్ద వేసి కొద్దిగా వేపి వంకాయ ముక్కలు తీసి వేయాలి. ఇందులో పసుపు తగినంత ఉప్పు కూడా వేసి కలిపి మూత పెట్టాలి. ముక్కలు మెత్తబడ్డాక ధనియాల పొడి, కొబ్బరి పొడి వేసి కలిపి మూతపెట్టి నిదానంగా ఉడికించాలి. చివరలో గరం మసాలా పొడి వేసి కలిపి దింపేయాలి. ఈ కూర అన్నం, రొట్టెలలోకి బావుంటుది.

# అటుకుల పాయసం



**కావలసినవి –**

అటుకులు – పావుకేజి, పాలు – లీటరు, పంచదార – పావుకేజీ, జీడిపప్పు – 10,
కిస్‌మిస్ – 10, నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి – అరటీస్పూన్.

**తయారీ విధానం –**

పాలు బాగా మరిగించాలి, అటుకులు నీళ్లలో కడిగి ఆరబెట్టాలి, కాగిన పాలల్లో యాలకుల పొడి, అటుకులు వేసి వెంటనే దించెయ్యాలి, లేకపోతే అటుకులు ముద్దవుతాయి, చివర్లో నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్ వేస్తే అటుకుల పాయసం రెడీ.



PADMASHALI YUVAK SANGH PRE-PRIMARY SCHOOL
పద్మశాలి యువక సంఘం ప్రీ-ప్రైమరి స్కూల్
पद्मशाली युवक संघ प्री-प्राईमरी स्कूल
41, S. J. Marg, Near Keshar Baug, Naigaum, Dadar (E), Mumbai-400 014. ✆ : 2413 3543 / 2410 9648.
Website : www.padmashaliyuvaksangh.org
E-mail : padmashaliyuvaksangh@gmail.com
Lamp of Knowledge will light the World
This Year we started Play Group
Pre-Primary School with a Child Psychologist
Beautiful Interior Painting with Pictures
Air Conditioned Classroom
Development Toys & Equipments
Celebrating All the Festivals & Events
Teaching Playway method
-e classes with Audio-Video Technology
Play Group
Nursery
Junior Kg
Senior Kg
Amissions are started
Limited seats are available



**Venkateshwarlu Potlabattini**
**Development Officer**
Mob.: +91 98929 20762



మీ విశ్వసనీయమైన ఆర్థిక
నేస్తం-నేటికీ, ఏనాటికీ!

**శ్రీరామ్ చిట్స్**

శ్రీరామ్ చిట్స్ (మహారాష్ట్ర) లిమిటెడ్,
నం. 4, 5, & 6, రెండవ అంతస్తు, తక్షశిల కో.హౌ.సొ. లిమిటెడ్
గోకుల్‌దాస్ మహాదేవ్‌దాస్ పాస్తా రోడ్, చిత్ర సినిమా దగ్గర,
దాదర్ (తూ.), ముంబయి - 400 014.
ఫోన్ - +91 (022) 4077 9666

**Shriram Chits**
Wise Investments Wise Borrowing

**EMPOWERING PEOPLE THROUGH PROSPERITY**

**Shriram Chits (Maharashtra) Ltd.,**
**No. 4,5, & 6, 2nd Floor, Takshashilla CHS Ltd.,**
**Gokuldas Mahadevdas Pasta Road, Near Chitra Cinema**
**Dadar (E), Mumbai - 400 014,**
**Tel.: +91 (022) 4077 9666**